



రొంపిచర్ల : సంతగుడిపాడులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు



నో..సైలెన్స్

- బైక్ సైలెన్సర్లను ఇష్టానుసారం మారుస్తున్న ఆకతాయిలు
- గుండెలు హడలేలా విపరీత, వింత శబ్దాలు
- పాదచారులు, స్థానికులకు తీవ్ర అసౌకర్యం
- మోత మోగిస్తున్నా పట్టించుకోని రవాణా శాఖ

8

పొగాకు రైతులను ఆదుకోండి

- పార్లమెంట్‌లో ఎంపీ లావు

ఇక రెండు నెలలకోసారి డీఆర్‌సీ మీటింగ్

- కలెక్టర్లను ఆదేశించిన ప్రభుత్వం

పునీత శౌరి బోధనలు ఆచరణీయం

రూ.35.71 కోట్ల సర్‌చార్జీ విడుదలకు కృషి

- జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ కు రెవిన్యూ మంత్రి హామీ

6

ఆదాయం, ఆరోగ్యమే అంతిమం



ఈపూరు : గోపువారిపాలెంలో దూడలకు వ్యాక్సిన్ వేస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ఆంజనేయులు



రెంటచింతల : గోలి గ్రామాలో నిర్వహించిన రైతు చర్చావేదికలో పశుదాణ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి

- ఆర్‌ఎస్‌కేల్లో రైతన్నా-మీకోసం చర్చా వేదికలు
- లాభసాటి సాగుకు పంచసూత్ర ప్రణాళిక..
- ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గేలా చైతన్యం
- అవగాహన కల్పించిన కలెక్టర్, ప్రజా ప్రతినిధులు
- యంత్రపరికరాలు, టార్పాలిన్ పట్టలకు రైతుల వినతి
- అన్నదాతల నుంచి విశేష స్పందన



పిడుగురాళ్ల మండలం జానపాడు రైతు చర్చావేదికలో కోడిపుంజుతో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

జిల్లా అంతటా రైతన్నా - మీ కోసం చర్చా వేదికలను బుధవారం విస్తృతంగా నిర్వహించారు. రైతులు ఉత్సాహంగా హాజరయ్యారు. తమ సమస్యలను తెలియజేశారు. జిల్లాలోని 330 రైతు సేవా కేంద్రాల వద్ద రైతన్నా - మీకోసం కార్యక్రమం ముగింపులో భాగంగా చర్చా వేదికలు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. వ్యవసాయ యంత్ర పరికరాలు, టార్పాలిన్ పట్టలు పంపిణీ చేయాలని, పత్తి కొనుగోలులో సీసీఐ ఆంక్షలను సడలించాలని, పంటలకు మద్దతు ధర పెంచాలని రైతులు వేదికల ద్వారా కోరారు.

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ప్రకృతి వ్యవసాయం వైపునకు ప్రతి రైతు మరలి, ప్రజల ఆరోగ్యం కాపాడేందుకు ఎరువుల వినియోగం తగ్గించాలని, సంప్రదాయ ఎరువులతో పెట్టుబడి తగ్గించుకోవాలని రైతులకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సూచించారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు ఈ పంచ సూత్రాలపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని చైతన్య పరిచారు. పత్తి, మిరప, వరి సాగుకే పరిమితం కాకుండా కూరగాయలు, పూలు, పండ్ల వంటి ఉద్యాన పంటల సాగు చేపట్టాలన్నారు. మార్కెట్‌లో డిమండ్ ఉన్న ఉద్యాన పంటలు సాగు చేస్తే మంచి ఆదాయం పొందవచ్చని రైతులకు తెలియజేశారు. ఎరువుల వినియోగం పూర్తిగా తగ్గించాలని అప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ప్రకృతి (మిగతా 8వ పేజీలో)



సత్తెనపల్లి : భృగబండలో జరిగిన చర్చావేదిలో ప్రకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్



అమరావతి: దిడుగులో ప్రకృతి విధానంలో పండించిన ఆకు కూరలను కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కు అందజేస్తున్న ఏవో



కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

రెండో విడత భూసమీకరణకు శ్రీకారం

- రేపటి నుంచే గ్రామాల్లో ఎల్‌పీ యూనిట్లు
- గుంటూరు, పల్నాడు కలెక్టర్లతో మంత్రి నారాయణ భేటీ
- సమావేశానికి హాజరైన తాడికొండ, పెదకూరపాడు ఎమ్మెల్యేలు

గుంటూరు, తుళ్లూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): అమరావతి రాజధానిలో రెండో విడత భూసమీకరణ ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇప్పటికే భూసమీకరణ ఉత్తర్వులు వెలువడగా బుధవారం గుంటూరు కలెక్టరేట్‌లో మంత్రి నారాయణ విధివిధానాలపై గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. తాడికొండ, పెదకూరపాడు ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, భాష్యం ప్రవీణ్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. గత శనివారమే ల్యాండ్ పూలింగ్ యూనిట్లకు డిప్యూటీ కలెక్టర్ల నియామకం జరిగిన ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో వెంటనే కార్యాలయాలు ఏర్పాటు చేసి శుక్రవారం నుంచే భూ సమీకరణ ప్రక్రియ ప్రారంభం కావాలని స్పష్టం చేశారు. సమావేశం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు.

బ్లూ, గ్రీన్ రాజధానిగా అమరావతి

ఏడీసీ అధికారుల సమీక్షలో మంత్రి నారాయణ

'అమ్యూజ్‌మెంట్ పార్కులు, ఎకో రిసార్టులు, మ్యూజికల్ ఫౌంటెయిన్స్, స్నో వరల్డ్‌లతో బ్లూ, గ్రీన్ కాన్సెప్ట్‌తో ప్రతిఒక్కరిని ఆకట్టుకునేలా రాజధాని అమరావతిలో ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. అమరావతిలో పచ్చదనం అభివృద్ధిపై బుధవారం ఆయన రాయపూడిలోని మున్సిపల్ శాఖ ప్రధాన కార్యాలయంలో అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏడీసీ) అధికారులతో (మిగతా 8వ పేజీలో)

అడవి బిడ్డల ప్రతిభకు వేదిక

కేఎల్‌యూలో ఘనంగా ఉద్భవ్-2025



- కేంద్ర మంత్రి జువల్ ఓరమ్‌కు వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని అందజేస్తున్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి



- ప్రారంభించిన కేంద్ర మంత్రి జువల్ ఓరమ్
- గొప్ప మార్పునకు నాంది: మంత్రి సంధ్యారాణి
- ఆకట్టుకున్న గిరిజన విద్యార్థుల నృత్యాలు

8

రేపు నారాకోడూరులో మెగా పీటీఎం 3.0

చేబ్రోలు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 5న శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ (మెగా పీటీఎం 3.0)లో భాగంగా నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాట్లను బుధవారం తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా మండల అధికారులతో కలిసి సందర్శించారు. పాఠశాలలో జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ పాల్గొంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో సభా వేదిక, విద్యార్థులు, తల్లిదండ్రులు కూర్చునే ప్రాంగణం, వాహనాల పార్కింగ్, అతిథుల రాకపోకల మార్గాలు, గ్రౌండ్‌లో శానిటేషన్, తాగునీటి సదుపాయం వంటి అంశాలను సబ్‌కలెక్టర్ పరిశీలించారు. ఉప ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమంలో.. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆమె అధికారులకు సూచించారు. రాష్ట్ర నాయకులు పాల్గొనే ఈ కార్యక్రమాన్ని నారాకోడూరులో ఒక ఆదర్శంగా నిర్వహించాలని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాయల సుబ్బారావు, తహసీల్దార్ శ్రీనివాసశర్మ, ఎంపీడీవో ఊహారాణి, ఈవోపీఆర్డీ రవిశంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏడుకొండలు, విద్యా కమిటీ ఛైర్మన్ గోపినాథ్ పాల్గొన్నారు.



నారాకోడూరు జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేస్తున్న తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

- జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ

శావల్యాపురం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ సూచించారు. శావల్యాపురం జడ్పీ ఉన్నత పాఠశాలను బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్ఎంఎంఎస్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులతో మాట్లాడి.. వారికి హాల్ టికెట్లు పంపిణీ చేశారు. జడ్పీపాఠశాలల్లోని 6, 7, 8 తరగతుల విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు.. ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లు అమర్చిన ల్యాబ్, మధ్యాహ్న భోజనం తయారు చేసే కిచెన్ గార్డెన్‌ను పరిశీలించి హెచ్‌ఎం, ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు. పాఠశాల గ్రంథాలయాన్ని సందర్శించి.. విద్యార్థులంతా ప్రతిరోజూ గ్రంథాలయానికొచ్చి పుస్తక పఠనం చేసేలా చూడాలన్నారు. అనంతరం డీఈవో మాట్లాడుతూ.. మార్చిలో జరగనున్న పదో తరగతి పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. గైర్హాజరవుతున్న విద్యార్థుల కారణాలు తెలుసుకొని..పాఠశాలలకు హాజరయ్యేలా చూడాలన్నారు. విద్యార్థులు క్రీడల్లోనూ రాణించేలా వారిని ప్రోత్సహించాలన్నారు. ఎంఈవో లలితాకుమారి, ఏఎంవో పూర్ణచంద్రరావు, హెచ్‌ఎం విజయలక్ష్మి, స్టాఫ్‌సెక్రటరీ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, సుభాష్‌చంద్రారెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థులకు హాల్ టికెట్ అందజేస్తున్న డీఈవో చంద్రకళ

భూ సమీకరణ గ్రామాలను సందర్శించిన కలెక్టర్

అమరావతి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించి రెండవ దఫా భూ సమీకరణ జరుగనున్న గ్రామాల్లో బుధవారం కలెక్టర్ కలెక్టర్ కృతికాశుక్లా, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పర్యటించారు. వైకుంఠపురం, పెదమద్దూరు, చావపాడు, ఎండ్రాయి, లేమల్లె, కర్లపూడి గ్రామాలను సందర్శించి.. ప్రత్యక్షంగా అక్కడి పరిస్థితులపై కలెక్టర్ అవగాహన పెంచుకున్నారు. వారి వెంట ఆర్డీఓ రమణాకాంత్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రవీణ్, తహసీల్దార్ డానియేలు ఉన్నారు.

స్ర్కబ్ టైఫస్.. కలకలం

పల్నాడు జిల్లాలో ఇద్దరు మృతి



- జీజీహెచ్‌లో చికిత్సతో కోలుకున్న మరొకరు
- పొలం పనుల్లో జాగ్రత్తగా ఉండాలన్న వైద్యాధికారులు
- బ్యాక్టీరియా గుర్తింపునకు గుంటూరు జీజీహెచ్‌లో ప్రయోగశాల
- దద్దులు, జ్వరం, తలనొప్పి, వణుకు, కండరాల నొప్పులే వ్యాధి లక్షణాలు

నరసరావుపేట, ముప్పాళ్ల, రాజుపాలెం, గుంటూరు మెడికల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): వివిధ జిల్లాలో వెలుగుచూసిన స్ర్కబ్ టైఫస్ కేసులు పల్నాడులోనూ కలకలం సృష్టిస్తున్నాయి. ఇప్పటికే ఇద్దరు మృతి చెందగా, మరొకరు చికిత్సతో కోలుకున్నారు. స్ర్కబ్ టైఫస్‌తో గ్రామీణులు వణికిపోతున్నారు. ప్రస్తుతం పల్నాడుతో పాటు బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ముమ్మరంగా పొలం పనులు జరుగుతున్నాయి. పలు ప్రాంతాల్లో స్ర్కబ్ టైఫస్ జ్వరాలు వెలుగు చూస్తున్నాయని, వీటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వైద్య ఆరోగ్యశాఖ సూచిస్తోంది. ప్రధానంగా పొలం పనుల్లో ఉన్న సమయంలో కుట్టే పురుగుతో స్ర్కబ్ టైఫస్ వ్యాధి వ్యాపిస్తున్నట్లు అర్థమవుతోంది. కాగా స్ర్కబ్ టైఫస్ లక్షణాలతో ముప్పాళ్ల మండలం రుద్రవరం గ్రామానికి చెందిన మోరబోయిన జ్యోతి (20), రాజుపాలేనికి చెందిన యాకసిరి నాగమ్మ(62) టైఫస్ లక్షణాలతో మృతి చెందగా, రాజుపాలెం మండలం కొత్తూరుకు చెందిన సాలమ్మ అనే మహిళ గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొంది కోలుకున్నారు. ఆయా ఘటనలు బుధవారం వెలుగుచూశాయి. దీంతో గ్రామస్థులు ఆందోళనకు గురయ్యారు. కాగా వైద్య శాఖ ఆయా గ్రామాల్లో (మిగతా 8వ పేజీలో)



రాజుపాలెం: కొత్తూరు గ్రామంలో సాలెమ్మతో మాట్లాడుతున్న వైద్యులు రవితేజా నాయక్, పాల్ రవి, సిబ్బంది

వ్యాధి లక్షణాలు ఇలా..

స్ర్కబ్ టైఫస్.. జంతువుల నుంచి మనుషులకు సోకే జూనోటిక్ వ్యాధి. ఓరియన్షియా సుసుగముషి అనే పేడ పురుగు బ్యాక్టీరియా వల్ల స్ర్కబ్ టైఫస్ జ్వరం సోకుతుంది. జ్వరబాధితుల్లో శరీరంపై ఒకే ఒక నల్లని మచ్చ ఏర్పడుతుంది. దీని వల్ల వ్యాధిని సులువుగా గుర్తించవచ్చు. ఈ పురుగు కుడితే రోగుల్లో శరీరంపై దద్దులు, జ్వరం, తలనొప్పి, వణుకు, కండరాల నొప్పులు లాంటి లక్షణాలు కనిపిస్తాయి. సకాలంలో గుర్తించకపోతే శ్వాస సంబంధిత వ్యాధులకు దారితీస్తుంది. లక్షణాలు కనబడిన వెంటనే ఆరోగ్య కేంద్రాల్లో చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వ్యాధిపై ఆందోళన అవసరం లేదని, శరీరాన్ని పూర్తిగా కప్పే దుస్తులు ధరించాలని, ఇంటి బయట నిద్రించకుండా ఉండాలని వైద్యులు తెలిపారు. పొలం పనులు చేసేవారు చేతులకు గ్లౌజులు, కాళ్లకు రబ్బరు బూట్లు ధరించాలని, ఇంటి చుట్టుపక్కల పొదలు, ఎలుకలు నివారించడంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

నిర్లక్ష్యానికి నిర్జీవ సాక్ష్యం



మొక్కలు నాటుతున్న సీఎం చంద్రబాబు (పాత చిత్రం)

మాచర్ల రూరల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనలూ ఇక్కడి అధికారుల చెవికెక్కలేదు. సీఎం స్వయంగా నాటిన మొక్కలు ఇప్పుడు కనిపించడం లేదు. కనీసం నెల రోజులపాటు కూడా మొక్కలను కాపాడలేకపోయారు.గత సెప్టెంబరు 20న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబునాయుడు మాచర్ల పట్టణంలో పర్యటించారు. పాతూరులోని యాదవ బజారులో స్వయంగా చీపురు పట్టి రోడ్లను శుభ్రం చేశారు. మున్సిపల్ క్వారీని ఆనుకుని ఉన్న ప్రాంతంలో సుమారు పది మొక్కలను నాటారు. దారి పొడవునా మొక్కలను నాటి సంరక్షించాలని, ఈ ప్రాంతాన్ని ఆహ్లాదకరంగా మార్చాలని అధికారులకు సూచించారు. సీఎం పర్యటనతో ఈ ప్రాంతమంతా సుందరంగా, ఆహ్లాదకరంగా మారింది. అయితే నెల గడిచే సరికే ఆ ప్రాంతం అధ్వానంగా తయారైంది. సీఎం నాటిన మొక్కల్లో ఒక్కటి కూడా ఇప్పుడు కనిపించడం లేదు. మొక్కలు నాటిన ఆనవాళ్లు కూడా లేవు. ఆ ప్రాంతమంతా అపరిశుభ్రంగా దర్శనమిస్తోంది. సీఎం పర్యటన సమయంలో రెండు సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయగా.. ఇప్పుడు ఒక్కటి మాత్రమే ఉంది. సాక్ష్యాత్తూ సీఎం సూచనలను అధికారులు పెడచెవిన పెట్టడంపై ప్రజలు విస్తుపోతున్నారు.



నేడు కానరాని మొక్కలు

బాలికను దత్తత తీసుకున్న అమెరికా దంపతులు

● ధ్రువపత్రం అందజేసిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



దత్తత తీసుకుంటున్న అమెరికన్ దంపతులు

నరసరావుపేట, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంరక్షణలో ఉన్న బాలికను అమెరికాకు చెందిన దంపతులు దత్తత తీసుకున్నారు. తల్లిదండ్రులు వదిలి వేసిన అమర ప్రగతి(2) అనే బాలికను అమెరికా దంపతులకు దత్తత ఇస్తూ కలెక్టర్ కృతిక శుక్లా బుధవారం ధ్రువపత్రం అందజేశారు. దంపతుల ఆర్థిక స్థితి, దత్తత అవసరం తదితర అంశాలను పరిశీలించారు. బాలికకు 21 ఏళ్లు వచ్చే వరకూ సంరక్షణను పర్యవేక్షిస్తామని, మొదటి సంవత్సరం ప్రతి వారం బాలిక పెంపకంపై సమీక్ష ఉంటుందన్నారు. అనంతరం మూడేళ్ల పాటు నెలకోసారి, ఆ తర్వాత ఏడాదికోసారి సమీక్ష చేస్తామన్నారు. సురక్షితమైన దత్తత కోసం ఐసీడీఎస్‌ను సంప్రదించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సాధికారత అధికారి ఎం.ఉమాదేవి, దత్తత మేనేజర్ ఎం.కుమారి, డీసీపీవో శౌరి రాజు, మిషన్ వాత్సల్య కో-ఆర్డినేటర్ సంతోష్‌కుమారి, ఈవో ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

ఇక రెండు నెలలకోసారి డీఆర్‌సీ మీటింగ్

● కలెక్టర్లను ఆదేశించిన ప్రభుత్వం

గుంటూరు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): ఇప్పటి వరకు మూడు, నాలుగు నెలలకు ఒకసారి జరుగుతోన్న జిల్లా సమీక్ష మండలి సమావేశం ఇక నుంచి రెండు నెలలకు ఒకసారి జరుగుతుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఈ సమావేశం తేదీని కొన్ని రోజులు ముందుగానే ఖరారు చేసి డీఆర్‌సీకి నామినేట్ అయిన సభ్యులంతా హాజరయ్యేలా ఆహ్వానించాలని సూచించింది. జిల్లాకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించి పురోగతిలోకి తీసుకురావడానికే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొంది. దీంతో ఏడాదిలో ఆరు సార్లు ఇకపై డీఆర్‌సీ మీటింగ్‌లు జరగనున్నాయి. దీని వల్ల పెండింగ్ సమస్యలపై చర్చించి పరిష్కారానికి ఆస్కారం ఏర్పడుతుందని ప్రజా ప్రతినిధులు, అధికారులు అంటున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా ఉన్నప్పుడు డీఆర్‌సీ మీటింగ్‌కు ఎంతో ప్రాధాన్యం ఉండేది. ఈ సమావేశానికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు తప్పక హాజరయ్యేవారు. ప్రభుత్వ స్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయాలపై డీఆర్‌సీలో తీర్మానం చేసి పంపించేవారు. అలాంటి తీర్మానాలకు ప్రభుత్వం కూడా ఆమోదం తెలిపేది. ఎప్పుడైతే జిల్లాల విభజన జరిగిందో అప్పటి నుంచి డీఆర్‌సీ ప్రతిష్ఠ మసకబారడం ప్రారంభించింది. మూడు, నాలుగు నెలలకు ఒకసారి మొక్కుబడి తంతుగా మారింది. ఈ నేపథ్యంలో మళ్లీ జవసత్వాలు తీసుకొచ్చేందుకు రెండు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

రాత్రిళ్లు ఎఫ్‌ఆర్‌ఎస్ నమోదంటే కష్టం

గుంటూరు సిటీ, డిసెంబర్ 3(ఆంధ్రజ్యోతి): రాత్రి వేళల్లో ఎఫ్‌ఆర్‌ఎస్ (ఫేస్ రికగ్నిజేషన్ సిస్టం) నమోదులో ఎదురవుతున్న ఇబ్బందులను ఏపీ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ ఎదుట కన్నీటి పర్యంతం అయ్యారు. బుధవారం కార్యదర్శిని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం గుంటూరులో విలేకరులతో అసోసియేషన్ కార్యదర్శి సందీప్‌కుమార్ మాట్లాడుతూ రాత్రిళ్లు ఎఫ్‌ఆర్‌ఎస్ వేయాలన్న నిబంధనను వెంటనే రద్దు చేయాలని హెల్త్ కార్యదర్శిని కోరామన్నారు. కార్యదర్శిని కలిసిన వారిలో అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా నాయకులు నీలిమ, నవీన్ తదితరులు ఉన్నారు.



సౌరబ్ గౌర్‌కు వినతిపత్రం అందజేత

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.6.70 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	140, 149, 160
చికెన్ విత్ స్కిన్(కిలో)	268.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	278.00

రూ. 35.71 కోట్ల సర్‌చార్జీ విడుదలకు కృషి

● జడ్పీ చైర్‌పర్సన్‌కు రెవెన్యూ మంత్రి హామీ



మంత్రి అనగానితో సంభాషణలో జడ్పీ చైర్‌పర్సన్

గుంటూరు సిటీ, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా పరిషత్‌కు రిజిస్ట్రేషన్ సర్ చార్జీ రూ.35.71 కోట్ల బకాయి వెంటనే విడుదల చేసేందుకు కృషి చేస్తానని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినాకు హామీ ఇచ్చారు. జడ్పీకి రిజిస్ట్రేషన్ సర్ చార్జీల బకాయి విడుదల చేయాలని చైర్‌పర్సన్ బుధవారం రెవెన్యూ మంత్రిని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఆర్థిక పరిస్థితులను మంత్రికి వివరించారు. ఉమ్మడి జడ్పీకి రిజిస్ట్రేషన్ సర్ చార్జీలు 2022 నుంచి రాలేదని వివరించారు. గుంటూరు జిల్లాకు రూ.22.34 కోట్లు, బాపట్ల జిల్లాకు రూ.2.18 కోట్లు, పల్నాడు జిల్లాకు రూ.11.19 కోట్లు రావాల్సి ఉందని మంత్రి దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి అనగాని ఆర్థిక శాఖ మంత్రితో మాట్లాడి విడుదల చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్‌ను శాలువాతో మంత్రి సత్కరించారు.

పునీత శౌరి బోధనలు ఆచరణీయం

● బిషప్ చిన్నాబత్తిని భాగ్యయ్య..

● వైభవంగా పునీతశౌరి తిరునాళ్ల



భక్తులకు సందేశమిస్తున్న బిషప్ చిన్నాబత్తిని భాగ్యయ్య

వట్టిచెరుకూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ మానవాళి మనుగడ కోసం నిత్యం పరితపిస్తూ అశువులు బాసిన మహోన్నత వ్యక్తి పునీత శౌరివారి జీవితమని గుంటూరు పీఠాధిపతి బిషప్ చిన్నాబత్తిని భాగ్యయ్య కొనియాడారు. గుంటూరులోని వట్టిచెరుకూరు మండలం మేజరు పంచాయతీ ముట్లూరు గ్రామంలో కుల, మతాలకు అతీతంగా ఆరాధిస్తూ పూజలందుకొనే పునీత శౌరి వారి తిరునాళ్ల మహోత్సవం బుధవారం మహోత్సవ సమష్టి దివ్య బలి పూజా కార్యక్రమానికి బిషప్ చిన్నాబత్తిని భాగ్యయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేవాలయ ప్రాంగణంలో తరలి వచ్చిన వందలాది భక్తులను ఉద్దేశించి సందేశమిచ్చారు. పునీత శౌరి వారు మహోన్నతమైన మహనీయులని, ఆయన బోధనలు ఆచరణీయమని కొనియాడారు. ఏసుప్రభు ఆదేశానుసారం ప్రపంచ మానవాళి మనుగడ కోసం నిత్యం తపిస్తూ.. చైతన్యవంతం చేయడంలో సఫలీకృతమయ్యారన్నారు. ప్రతి ఒక్కరూ రాగద్వేషాలు, కుల, మతాలు, కక్షలు, కార్పణ్యాలు వీడి శాంతి మార్గంలో నడిపించేందుకు ఆయన పడిన అష్టకష్టాలను గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో భక్తులను ఉద్దేశించి సమష్టి పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సందేశమిచ్చారు. రాత్రికి భారీ సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు, కుటుంబ సభ్యులతో కలసి కొవ్వొత్తులతో ప్రదక్షణలు నిర్వహించారు. తిరునాళ్లలో ప్రధాన ఘట్టమైన తేరు ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. స్థానిక దేవాలయ ప్రాంగణంలోని హృదయ మందిరం వద్ద.. గ్రామానికి చెందిన కొచ్చర్ల జ్యోతిరాజు గుంటూరులో స్టెమ్స్ స్కూల్ కరస్పాండెంట్‌గా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ఈ వేడకల నేపథ్యంలో ఆయన తల్లిదండ్రులు కొచ్చర్ల శౌరయ్య, ఆంతోనమ్మల జ్ఞాపకార్థం పునీత శౌరివారి 40 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. నిర్మాణ ప్రదేశంలో పలువురు ఫాదర్ల సమక్షంలో జ్యోతిరాజు కుటుంబ సభ్యుల సమక్షంలో బిషప్ భాగ్యయ్య ప్రత్యేక ప్రార్థనలు చేసి, భూమి పూజ చేశారు. తిరు నాళ్ళ సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరగకుండా డీఎస్పీ భానోదయ పర్యవేక్షణలో సీఐ రమా నాయక్ బందోబస్తు నిర్వహించారు.

పొగాకు రైతులను ఆదుకోండి

● పార్లమెంట్‌లో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు



నరసరావుపేట, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : పొగాకు రైతులు తీవ్ర కష్టాలు పడుతున్నారని, వేలం కేంద్రాల్లో విక్రయించేందుకు తీసుకొస్తున్న పొగాకు లాట్లను తిరస్కరిస్తున్నారని దీంతో ధర పతనం అవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని బుధవారం పార్లమెంట్ సమావేశంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు బాధిత రైతుల గోడు వినిపించారు. పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం పొగాకు రైతుల దయనీ స్థితిని వివరించారు. ఏపీ ప్రభుత్వం రూ.278 కోట్లు ఖర్చు చేసి రైతులను ఆదుకుందని, సీఎం చంద్రబాబు నాయుడు అభ్యర్థన మేరకు, పొగాకు బోర్డు ద్వారా కేంద్రం వెంటనే ఆర్థిక సాయం అందించాలని కోరారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఐటీసీ నిర్లక్ష్యంపై ఎంపీ ధ్వజమెత్తారు. దేశంలో అతిపెద్ద టొబాకో కంపెనీగా ఉన్న ఐటీసీ 2025 -26 సంవత్సరం రెండో త్రైమాసికంలోనే రూ.5,187 కోట్ల లాభాలు ఆర్జించిందని గుర్తుచేశారు. అయితే పల్నాడు, గుంటూరు ప్రాంతాల్లో పొగాకు సాగుపై ఆధారపడి ఉన్న రైతుల సంక్షేమం, పంట వైవిధ్యీకరణ, వ్యవసాయ స్థిరీకరణ వంటి అంశాల్లో సీఎస్ఆర్ నిధులు వినియోగించడంలో ఐటీసీ పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని లోక్‌సభలో ఎండగట్టారు. రైతులు లాభాల మూలస్తంభమైతే కంపెనీలు సమాజ బాధ్యతలను నిర్వర్తించాల్సిన సమయం ఇదేనని స్పష్టం చేశారు. పల్నాడు ప్రాంతాల్లో రైతులకు ప్రత్యేక రక్షణ చర్యలు అవసరమని కోరారు. రైతుల వద్ద ఉన్న పొగాకు నిల్వలను కొనుగోలు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఏఎన్‌యూ యువజనోత్సవాలు వాయిదా

ఏఎన్‌యూ, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈ నెల 6 నుంచి 8 వరకు జరగాల్సిన అంతర కళాశాలల యువజనోత్సవాలను వాయిదా వేసినట్లు యువజనోత్సవం సమన్వయకర్త ఆచార్య ఎస్.మురళీమోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6న అంబేడ్కర్ వర్ధంతి కారణంగా యువజనోత్సవం మారిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 8న ప్రారంభమై 10వ తేదీ ముగుస్తుందని ఆయన చెప్పారు. అంబేడ్కర్ వర్ధంతి రోజు. యువజ నోత్సవం నిర్వహణ సమంజసం కాదంటూ పలువురు పరిశోధకులు, విద్యార్థులు సునీల్ మామిడి, సీహెచ్.రవికుమార్, సతీష్ బురదగుంట, బి.ప్రిన్స్ తదితరులు వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలానికి వినతిపత్రం అందజేశారు. యువజనోత్సవం నిర్వహించే రోజునే.. అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎవరూ ఉండరన్నారు. కార్యక్రమాన్ని వాయిదా వేయాలని కోరారు.

గణపవరం పీహెచ్‌సీని సందర్శించిన

ఆరోగ్య శాఖ కమిషనర్

నాదెండ్ల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గణపవరం గ్రామ పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ జి. వీరపాండ్యన్ బుధవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. సాయంత్రం 5:25 గంటల సమయంలో ఆయన ఆరోగ్య కేంద్రానికి వచ్చారు. ఐతే అప్పటికే సిబ్బంది వెళ్లి పోవడంతో పాటు తాళాలు వేసి ఉండటాన్ని ఆయన గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించి ఫొటోలు, వీడియోలు తీసుకున్నారు. సాధారణ పర్యటనలో భాగంగానే ఆయన సందర్శించినట్లు సమాచారం.

ఆదాయం, ఆరోగ్యమే అంతిమం

(5వ పేజీ తరువాయి)

వ్యవసాయం ద్వారా పండించిన పంటలు.. కూరగాయలు, ఆకుకూరలను చర్చా వేదికల వద్ద స్టాల్స్ ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం సూచించే విధంగా నవధాన్యాల చక్రాలను ప్రదర్శించారు. పశువుల దాణా పంపిణీ చేసి, పశువులకు టీకాలు వేశారు. రైతుల అభిప్రాయాలను పరగణలోకి తీసుకుని.. 2025-26 రబీ, 2026 ఖరీఫ్, 2026-27 రబీ సీజన్‌లలో పంటల సాగుపై ప్రణాళికలు వ్యవసాయశాఖ రూపొందిచనుంది. వ్యవసాయం, ఉద్యాన, పశుసంవర్ధకం, సెరీ కల్చర్ అధికారులు, మార్కెట్ యార్డు చైర్మన్లు, నీటి సంఘాల అధ్యక్షులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

● అమరావతి మండలం దిగుడు గ్రామంలో నిర్వహించిన రైతు చర్చా వేదికలో కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. మునగోడు సొసైటీ నుంచి రైతులకు రుణాల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ జేడీ ఎం.జగ్గారావు, ప్రకృతి వ్యవసాయం అధికారిణి అమలకుమారి పాల్గొన్నారు.

● సత్తెనపల్లి మండలం భృగబండ రైతు చర్చా వేదికలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ పాల్గొన్నారు. వ్యవసాయం లాభసాటి కావాలని, అన్నదాతల అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ ధేయమని వారు పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం మరింతగా ప్రోత్సాహం అందిస్తుందన్నారు.

● ఈపూరు మండలంలోని గోపువారిపాలెంలో జరిగిన రైతు చర్చా వేదికలో ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ.. నూతన వ్యవసాయ పద్ధతులను ఎప్పటికప్పుడు రైతులు అందిపుచుకొవాలని సూచించారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏటా రైతుకు రూ.20వేల పెట్టుబడి సాయం ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు.

● పిడుగురాళ్ల మండలం జానపాడులో నిర్వహించిన రైతు చర్చా వేదికలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పంటల సాగులో ప్రకృతి సహజ సిద్ధ పద్ధతులను ఉపయోగించి పెట్టుబడి తగ్గించుకొని.. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని కోరారు.

● రెంటచింతల మండలం గోలి గ్రామంలో జరిగిన రైతు చర్చా వేదికలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. లాభసాటి సాగు వైపు రైతాంగం పయనించాలని సూచించారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు.

● రొంపిచర్ల మండలం సంతగుడిపాడులో రాత్రి నిర్వహించిన రైతు చర్చావేదికలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. రైతులు ప్రకృతి వ్యసాయం చేయాలని కోరారు.

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయం నీటిమట్టం గురువారం నాటికి 579.50 అడుగులు ఉంది. ఇది 281.56 టీఎంసీలకు సమానం. మొత్తం ఔట్‌ఫ్లో 15,445 క్యూసెక్కులు. శ్రీశైలం నుంచి ఇన్‌ఫ్లో 15,445 క్యూసెక్కులు.

41,369 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 43,369 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 41,814 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 12,872 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఏసీ కామన్ వెరైటీ		
334	10000	17000	334	10500	16800
నెంబరు. 5	11500	15600	నెంబరు. 5	11000	15500
273	----	----	273	----	----
341	10500	16800	341	12000	17300
4884	----	----	4884	12000	14200
సూపర్ 10	----	----			
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	15500	తేజ	11000	15000
షార్క్-1	----	----	బ్యాడిగి 355	11000	17500
బ్యాడిగి	10500	17200	దేవనూరు డీలక్స్	10500	16000
దేవనూరు డీలక్స్	11000	16500	తాలుకాయలు	5000	7800
ఆర్మూరు	10500	13300			

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

ప్రభుత్వ లేఅవుట్‌ల పరిశీలన

మాచర్ల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ లేఅవుట్‌ను బుధవారం మున్సిపల్ కమిషనర్ వేణుబాబు పరిశీలించారు. ప్రభుత్వ లేఅవుట్స్, పేదలకు కేటాయించిన స్థలాల్లో హౌసింగ్ స్కీం కింద జరుగుతున్న గృహ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ మరియదాసుకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ అలీ, తేజ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజాదర్బార్

మాచర్ల, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నెహ్రూనగర్‌లో ఉన్న టీడీపీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యాన ప్రజాదర్బార్ నిర్వహించనున్నారు. ప్రజలు ఆధార్ జిరాక్స్‌తో సమస్యలపై అర్జీలు అందించాలన్నారు.

మండల పరిషత్ సమావేశం ..

పిడుగురాళ్ల, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): పిడుగురాళ్ల మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో జరుగనున్నదని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నాగచంద్రకుమారి తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు హాజరుకావాలని కోరారు.

బ్రహ్మనాయుడు జడ్పీహెచ్ఎస్‌లో ఫుడ్ ఫెస్టివల్

కారంపూడి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్ బుధవారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు మైదా, నూనె, పంచదార లేకుండా ఆహార పదార్థాలు తయారు చేసి స్టాల్స్‌లో ప్రదర్శించారు. అధికారులు వీటిని రుచి చూశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రవికుమార్, హెచ్ఎం శివశేషిరెడ్డి, ఒకేషనల్ ట్రైనర్ శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

దత్తజయంతికి సాయి ప్రేమ మందిరం ముస్తాబు

విజయపురిసౌత్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): గురువారం నిర్వహించనున్న దత్తజయంతి వేడుకలకు స్థానిక శ్రీసాయి ప్రేమ మందిరం ముస్తాబైంది. ఆలయాన్ని విద్యుత్‌దీపాలతో అలంకరించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

బస్టాండ్ ప్రాంగణంలో పిచ్చిమొక్కల తొలగింపు

గురజాలటౌన్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బస్టాండ్ ప్రాంగణంలోని పిచ్చి మొక్కలను బుధవారం గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు టీడీపీ నేతలు జమ్మిగుంపుల నాగేశ్వరరావు, గంట సాంబశివరావులు జేసీబీతో తొలగింపజేశారు. బస్టాండ్ ఆవరణలోని గుంతలను గ్రావెల్‌తో పూడ్చి వేయించారు.

నేడు ఎమ్మెల్యే యరపతినేని గురజాల రాక

గురజాలటౌన్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): గురజాలలో గురువారం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పర్యటించనున్నారు. పట్టణంలోని శ్రీపాత పాటేశ్వరి అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. గంగవరం రోడ్డులోని ఎడ్ల బండ లాగుడు పోటీలను ఆయన ప్రారంభించనున్నారు.

నేడు మంచికల్లు పోలేరమ్మ తిరునాళ్ల..

రెంటచింతల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మంచికల్లు గ్రామ పోలేరమ్మ తిరునాళ్లను గురువారం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లుచేశారు. ఆలయాన్ని శోభాయమానంగా విద్యుద్దీపాలతో అలంకరించారు. ఎమ్మెల్యేలు యరపతినేని శ్రీనివాసరావు, జూలకంటి బ్రహ్మానందరెడ్డిలు తిరునాళ్లకు హాజరుకానున్నారు. డీఎస్పీ జగదీష్ నేతృత్వంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

ఎస్టీయూ మండల అధ్యక్షుడిగా శ్రీనునాయక్

రెంటచింతల, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): మండల ఎస్టీయూ సమావేశంలో బుధవారం బేబీరాణి అధ్యక్షతన నిర్వహించగా నూతన అధ్యక్షుడిగా కె.శ్రీనునాయక్, ప్రధాన కార్యదర్శిగా ఎం.వెంకటేష్, ఆర్థిక కార్యదర్శిగా లింగమ్మలను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా లేళ్ల శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షుడిగా జిగురు చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా కృష్ణవేణి, మహిళా కార్యదర్శిగా తుషారిక జిల్లా కౌన్సిలర్లుగా పలువురిని నియమించారు. పీఆర్సీ అమలు చేసే లోపు 30 శాతం ఐఆర్ ప్రకటించాలని వారు కోరారు.

పార్టీ బలోపేతమే లక్ష్యం

● ఎంఎస్ఎంఈ డైరెక్టర్ డాక్టర్ చినరాజు

పెదకూరపాడు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పార్టీ బలోపేతమే లక్ష్యమని ఎంఎస్ఎంఈ డైరెక్టర్ డాక్టర్ గుడిపూడి చినరాజు అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలోని టీడీపీకి బలహీనంగా ఉన్న 199, 207, 211 పోలింగ్ బూత్‌లకు పరిశీలకులుగా వెళ్లిన డాక్టర్ చినరాజు ఆయా బూత్‌లను సందర్శించి యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, పార్టీ ముఖ్య నాయకులు, కుటుంబ సాధికార సారధులతో చర్చించినట్టు బుధవారం తెలిపారు. మూడు పోలింగ్ బూత్‌లలో ఉన్న సమస్యలను రాష్ట్ర పార్టీ కార్యాలయానికి పంపించనున్నట్టు ఆయన వివరించారు.

బావమరిదిపై కత్తితో దాడి

మాచర్ల రూరల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాల నేపథ్యంలో బావమరిదిపై బావ కత్తితో దాడి చేసిన సంఘటన మాచర్లలో జరిగింది. పట్టణంలోని కోడెల శివప్రసాదరావు కాలనీకి చెందిన రాజానాయక్ ఆటో నడుపుతూ జీవిస్తున్నాడు. బుధవారం తన బావ బత్తుల దినేష్‌తో కలిసి రింగురోడ్డు సమీపంలో మద్యం సేవించారు. కుటుంబ కలహాల నేపథ్యంలో వీరి మధ్య మాటామాటా పెరిగి ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో దినేష్ కత్తితో తన బావమరిది రాజానాయక్‌పై దాడి చేశాడు. గాయాలైన రాజానాయక్‌ను స్థానికులు పట్టణ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పొందుగుల కృష్ణానదిలో గుర్తు తెలియని మృతదేహం

దాచేపల్లి, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): దాచేపల్లి మండలం పొందుగుల గ్రామ శివారులోని కృష్ణానదిలో గుర్తుతెలియని మృతదేహాన్ని గుర్తించి స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడు 45 నుంచి 50 సంవత్సరాల వయసుగల వ్యక్తిగా భావిస్తున్నారు. వీఆర్‌వో రిపోర్టు ఇవ్వగా దాచేపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రేపు మెగా పేరెంట్స్ టీచర్ మీట్

సత్తెనపల్లి, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): సత్తెనపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్ మీట్‌ను నిర్వహించనున్నట్టు ఎంఈవో శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. ఈ నెల 5వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావాలన్నారు.

నేడు డీడీవో కార్యాలయ ప్రారంభం

సత్తెనపల్లి రూరల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గుంటూరు రోడ్డులో నిర్మించిన సత్తెనపల్లి డీడీవో కార్యాలయాన్ని ఈనెల 4వ తేదీ ఉదయం 11 గంటలకు ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొణిదల పవన్‌కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభిస్తారని ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి బుధవారం తెలిపారు.

రైతు సంక్షేమమే కూటమి ధ్యేయం

● ఎమ్మెల్యే యరపతినేని


ధాన్యం కుప్పలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాడని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం జానపాడులో రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వ్యవసాయరంగానికి ప్రాధాన్యత ఇస్తూ రైతులకు వ్యవసాయ పనిముట్లను రాయితీతో అందిస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయంలో రైతులకు గ్రామస్థాయిలో వ్యవసాయ అధికారులు మెలకువలు అందిస్తున్నారన్నారు. రైతులు వాణిజ్య పంటలు, లాభసాటి పంటలపై దృష్టిసారిస్తే మేలు కలుగుతుందన్నారు. రాష్ట్రంలో ఐటి రంగాన్ని, వ్యవసాయ రంగాన్ని చంద్రబాబు జోడెద్దుల బండిలా నడుపుతున్నాడన్నారు. ముందుగా వ్యవసాయశాఖ, అనుబంధశాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. జానపాడు సమీపంలో ఆరబోసిన ధాన్యం కుప్పలను ఎమ్మెల్యే పరిశీలించి రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కళ్లం విజయభాస్కర్‌రెడ్డి, డాక్టర్ వున్నం నాగమల్లిఖార్జునరావు, యార్డు చైర్మన్ తురకా వీరస్వామి, తహసీల్దార్ మధుబాబు, వ్యవసాయాధికారులు శ్రీకృష్ణదేవరాయలు, సంధ్యారాణి, అంజలీబాయి, గండికోట వెంకటేశ్వర్లు, యడ్లపల్లి శివ, వున్నం సురేష్, ముప్పాళ్ల సాంబయ్య, పాల శ్రీను, కోట శ్రీను, ఆళ్ల శ్రీను, కూరపాటి కొండలు, నారాయణ, కొంకా రాధ, ఈదర అనురాధ, తాళ్ల నిర్మల, పావులూరి కోటయ్య, బండ్ల వెంకటేష్, డిల్లీ, ఖాశిం, అంజి, పశుసంవర్ధకశాఖ ఏడీఏ శ్రీనివాసరావు, సర్పంచ్ మర్యాదరావు, పర్వతనేని రామారావు, పాదర్తి రాజేశ్వరి పాల్గొన్నారు.

పేదవాడి ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ భరోసా

పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ భరోసానిస్తున్నదని ఎమ్మెల్యే యరపతినేని తెలిపారు. బుధవారం పిడుగురాళ్ల పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 79మందికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటికి 510మందికి సుమారు రూ.5కోట్లు అందించామన్నారు. 79మందికి బుధవారం రూ.60 లక్షల 78వేల 711 చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు, తహసీల్దార్ మధుబాబు, ఏఎంసీ చైర్మన్ తురకా వీరస్వామి, షేక్ బాబావలి, పాండురంగ శ్రీను, పిల్లి చెన్నారావు, గండికోట వెంకటేశ్వర్లు, వేముల వినోద్ రెడ్డి, వడ్డవల్లి సాంబశివరావు, కనిగిరి శ్రీను, దియ్యా రామకృష్ణ, ఎల్‌వీఆర్, జొన్నలగడ్డ శ్రీను, మందా డేవిడ్, సయ్యద్ అమీర్‌అలి, నర్రా షల్లయ్య, కొల్లి కృష్ణమూర్తి, బూదెయ్య, చిరుమామిళ్ల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

అధిక దిగుబడి పెంచేందుకే 'రైతన్నా.. మీకోసం'

● కలెక్టర్ కృతికా శుక్లా



లబ్ధిదారులకు రుణాల చెక్కును అందజేస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

అమరావతి, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): రైతన్నలు సాగు చేసే పంటల్లో అధిక దిగు బడి, ఆదాయం పెంచేందుకే ప్రభుత్వం రైతన్నా.. మీకోసం కార్యక్రమం నిర్వహిస్తుందని కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. బుధవారం మండలపరిధిలోని దిడుగు గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. సేంద్రీయ ఎరువులతో పండించిన కూరగాయలు, ఆకుకూరల స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పంటల మార్పిడి విధానాన్ని పాటించడం వల్ల భూసారం సురక్షితంగా ఉంటుందని, రసాయన ఎరువులకన్నా సేంద్రియ ఎరువులతో పండించిన పంటలు ఆరోగ్యంతో పాటు ఆదాయాన్ని కలుగజేస్తాయన్నారు. రైతులు వేరువేరు పంటలను సాగుచేయడం వల్ల ఆదాయాన్ని పొందవచ్చునన్నారు. ప్రభుత్వం కూడా వ్యవసాయశాఖ అనుబంధ శాఖల ద్వారా రైతులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ వ్యవసాయశాఖ అధికారుల సూచనల మేరకు రైతులు పంటలసాగును కొనసాగించి ఆదాయం పొందాలన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నియోజకవర్గంలో రైతుల సమస్యలను రెవెన్యూ అధికారులు పరిష్కరించాలన్నారు. మునగోడు పీఏసీఎస్ ద్వారా రూ.80లక్షల రుణాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి, ఎంపీపీ హనుమంతరావు, మునగోడు పీఏసీఎస్ చైర్‌పర్సన్ నాగోతు నాగార్జున, డీఏవో జగ్గారావు, డీహెచ్‌వో వెంకట్రావు, ప్రకృతి వ్యవసాయం జిల్లా అధికారి అమలకుమారి, తహసీల్దార్, ఎంపీడీవో,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

డబల్ రోడ్డు నాణ్యత ప్రమాణాల పరిశీలన

క్రోసూరు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): ధరణికోట నుంచి బెల్లంకొండ వరకు నిర్మాణమవుతున్న డబల్ రోడ్డు నాణ్యత విషయంలో కాంట్రాక్టర్, అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. ధరణికోట - బయ్యవరం గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణ నాణ్యతను బుధవారం ఆయన పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా నిర్మాణం పూర్తిచేసి ప్రజలకు అందించాలని సూచించారు. కాగా క్రోసూరులో మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారు జామువరకు జరిగిన అయ్యప్పస్వామి భజన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రవీణ్ పాల్గొన్నారు. ఆయనతోపాటు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అన్నదాతల చెంతకు ఆధునిక సాంకేతికత

● ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి



ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

రెంటచింతల, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): అన్నదాతల చెంతకు ఆధునిక సాంకేతికతను తీసుకొచ్చి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే ధ్యేయంతో సీఎం చంద్రబాబు వ్యవహరిస్తున్నారని అందులో భాగంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అధ్యయనం చేయడానికి గ్రామాల బాటపట్టామని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గోలి గ్రామంలో రైతుసేవా కేంద్రం వద్ద రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వర్క్‌షాపులో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఏవో కట్టా లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో ఒక్క టార్పాలిన్ పట్టా కూడా ఇవ్వకుండా వ్యవసాయరంగాన్ని నాశనం చేశారని ధ్వజమెత్తారు. ఇప్పుడిప్పుడే రాష్ట్రం ముందుకెళ్తుందని ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందుకోవాలన్నారు. స్టాల్స్‌లో ఏర్పాటుచేసిన కూరగాయలు, ధాన్యంలో తేమ చూసే యంత్రాన్ని పరిశీలించారు. వాటర్‌గ్రిడ్ ద్వారా రూ.40లక్షలతో ట్యాంక్ నిర్మిస్తున్నారని, మరో రూ.20లక్షలతో ఇంటింటికి నీరందిస్తామన్నారు. రూ.1.93 కోట్ల వ్యయంతో పీహెచ్‌సీ నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.

యువత పరాన్నజీవులుగా మారకూడదు

మాచర్ల, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): యువత పరాన్నజీవులుగా మారకూడదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సీడాప్, డీఆర్‌డీఏ సంయుక్త ఆధ్వర్యాన బుధవారం పట్టణ పురపాలక సంఘ కార్యాలయంలో డ్వాక్రా వీవోలతో గ్రామీణ యువతకు ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాలపై నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. గ్రామీణ యువతకు కూటమి ప్రభుత్వం సువర్ణ అవకాశాన్ని కల్పిస్తుందని, అందరూ అందిపుచ్చుకోవాలన్నారు. తద్వారా ఉద్యోగ, ఉపాధి రంగాల్లో స్థిరపడాలని కోరారు. 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లు శ్రమిస్తున్నారని చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో జేడీఏ జగదీశ్వరరెడ్డి, ఉద్యానాధికారి ఎనిబెరా మెహన్, కోరే నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, ల్యాబ్ అంజి, బి.నాగేశ్వరరావు, త్రిపుర గోవర్ధనరావు, టీడీపీ మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి, డీసీ చైర్మన్ పి.నరసింహారావు, మార్కెట్ యార్డు చైర్మన్ ఆర్.మధు, వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్ దుర్గారావు, శాంతినాయుడు, వజ్రం నాయక్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, వీవోలు, సుమంత్‌రెడ్డి, రామకృష్ణ, అల్లం బ్రహ్మారెడ్డి, నరసింహారావు, అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

దివ్యాంగులను ప్రోత్సహించాలి


క్రోసూరు జరిగిన కార్యక్రమంలో విజేతలకు బహుమతు లు అందజేస్తున్నఎంఈవో - 2 గణేష్

క్రోసూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులను గౌరవించటం, వారి అవసరా లకు అనుగుణంగా వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేయటం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని క్రోసూరు ఎంఈవో-1 జీ కృష్ణ, ఎంఈవో-2 ఎం గణేష్ అన్నారు. క్రోసూరు హైస్కూల్లోని భవిత సెంటర్లో జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో వారు పాల్గొన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక పాఠశాలలు నడుపుతుందని, అన్ని విధాలుగా అనేక రాయితీలు కల్పిస్తుందని, తల్లిదండ్రులు అర్థం చేసుకొని దివ్యాంగు లను ప్రతి రోజు పాఠశాలలకు పంపించి వారిని తీర్చిదిద్దాలన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆటల పోటీలు, పాటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దుగ్గి బాబూరావు, భవిత సెం టర్ ఎడ్యుకేటర్ షేక్ నసీమా బేగం, ఐఈఆర్‌పీ వెంకటరత్నం, సీఆర్‌పీ సత్తార్, సుభానీ, రాంబాబు, శాంత పాల్గొన్నారు.

న్యాయ అవగాహన సదస్సు

మాచర్ల: పట్టణంలోని సూర్యకిరణ్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మానసిక దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాచర్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ మాట్లాడుతూ మానసిక దివ్యాంగులపై సమాజం బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రభుత్వ పథకాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జయ తదితరులు పాల్గొన్నారు.

● మాచర్ల రూరల్: పట్టణంలోని బీఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో బుధవారం అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షుడు ఎస్కే పాషావలి ఆధ్వర్యాన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు, టిఫిన్ బాక్సులు, ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డీవైఈవో గాదె రామకృష్ణారావు, డాక్టర్ దశరథ్ చౌహాన్, గోలి శ్రీనివాసరావు, రోటరీ క్లబ్ అధ్యక్షుడు తుమ్మల సత్యప్రసాద్, కృష్ణవేణి, ఎస్‌వీఆర్ కళాశాలల ప్రిన్సిపాల్ వై వెంకట్రామయ్య, పాండురంగరావు, అంజిబాబు, అన్వర్‌బాషా పాల్గొన్నారు.

● మాచవరం: దివ్యాంగుల ప్రోత్సహించటం ద్వారా వారు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని ఎంఈవో శ్రీధర్ తెలిపారు. బుధవారం మాచవరం జడ్పీ హైస్కూల్‌లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వరప్రసాదు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

● పిడుగురాళ్ల: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక బొగ్గవరపు సీతారామయ్య మానసిక వికలాంగుల శిక్షణా కేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ల (అక్షయ) ఆధ్వర్యంలో టంగుటూరి వెంకట సుబ్బారావు చారిటబుల్ ట్రస్టు సహకారంతో రెండు సీలింగ్ ఫ్యాన్లు, చేతి కర్రలు, సైకిళ్లను క్లబ్ అధ్యక్షులు ఆవుల జనార్ధనరావు, జోన్ చైర్మన్ టంగుటూరి సతీష్, పట్టాభి, గుండా రమేష్, వేముల సత్యనారాయణ, కోసూరు శ్రీనివాసరావు, మధుసూదనాచారి, తదితరులు అందజేశారు.

● అచ్చంపేట: అచ్చంపేటలో సీపీఐ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించినట్టు సీపీఐ మండల కార్యదర్శి ఎస్కే మస్తాన్ బుజ్జి తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం ఇళ్ళ స్థలాలతో పాటు ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు దివ్యాంగుల కు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి సంపంగుల ఏడుకొం డలు, మండల కార్యదర్శి ఎస్కే మస్తాన్ బుజ్జి, నరసింహారావు, లక్ష్మి, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే మాచర్ల అభివృద్ధి

మాచర్ల రూరల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరిగిందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం పట్టణ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రధాన సాగునీటి, తాగునీటి ప్రాజెక్ట్‌లను కాంగ్రెస్ పార్టీ పూర్తి చేసిందన్నారు. 2019-2024 మధ్య ఉన్న అరాచక పార్టీని, ఇప్పుడు ఉన్న అబద్ధాల పార్టీలపై ప్రజల్లో విశ్వాసం పోయిందన్నారు. క్యాక్రమంలో మండల అధ్యక్షుడు కొమ్ము కోటేశ్వరరావు, వంగపాటి నాగరాజు, దొడ్డా శ్రీనివాసరావు, షేక్ నాసర్‌వలి, పినపాటి రమేష్, రాగిడి ప్రతాప్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు బాలికల అదృశ్యం

రెంటచింతల, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): రెంటచింతల పరిధిలోని అంథోనివారి కాలనీకి చెం దిన ఇద్దరు మైనర్ బాలికలు మంగళవారం మ ధ్యాహ్నం నుంచి కనపడడంలేదని వారి తల్లిదం డ్రులు బుధవారం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఓ బాలిక ఇంటర్ చదువుతుండగా మరో బాలిక టెన్త్ చదువుతుంది. ఫిర్యాదులను స్వీకరించినట్లు ఎస్ఐ సీహెచ్ నాగార్జున చెప్పారు.

కృష్ణా నదిలో చెత్తాచెదారం తొలగింపు చర్యలు

దాచేపల్లి, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): కృష్ణానదిలో పేరకుపోయిన రసాయన వ్యర్థాలను అధికారుల పర్యవేక్షణలో పారిశుధ్య కార్మికులు తొలగింపుపనులు చేపట్టారు. బుధవారం దాచేపల్లి మండలం తంగెడ సమీపంలోని కృష్ణానదిపై ని ర్మించిన బ్రిడ్జి వద్ద గురజాల ఆర్డీవో మురళీకృష్ణ, తహసీల్దార్ శ్రీనివాస్‌యాదవ్, మైనింగ్ ఏడీ ప్ర కాష్‌కుమార్ కలుషితానికిగల ఆధారాలను సేకరించి నీటి శాంపిల్స్ తీశారు. దాచేపల్లి డీటీ బ్ర హ్మయ్య ఆధ్వర్యంలో పనులు చేపట్టారు.

పరీక్షల నిమిత్తం కలుషిత నీరు సేకరణ

మాచవరం: మండలంలోని రేగులగడ్డ, వెల్లంపల్లి, వేమవరం, గోవిందాపురం కృష్ణా పరివాహక గ్రామాల్లో బుధవారం అధికారుల బృందం పర్యటించింది. కృష్ణా పరివాహక గ్రామాల్లో నదినీరు కలుషితం కావటంతో స్పందించిన అధికారులు ఆ నీటిని పరీక్షల నిమిత్తం సేకరించి ల్యాబ్‌కు పంపించినట్లు ఎంపీడీవో విష్ణు చిరంజీవి తెలిపారు. ప్రస్తుతానికి కృష్ణానది నీటిని వాడుకోవద్దని సూచించారు. నివేదికను కలెక్టర్‌కు ఇస్తామని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో ఈవోఆర్‌డీ ప్రసాదు, పీఎస్‌లు ఉన్నారు.


మాచవరం: రేగులగడ్డలో నది నీటిని సేకరిస్తున్న ఎంపీడీవో విష్ణు చిరంజీవి తదితరులు

పంట మార్పిడి విధానాన్ని అవలంభించాలి

● ఎమ్మెల్యే కన్నా


సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి రూరల్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): రైతులు పంటల మార్పిడి విధానాన్ని అవలంభించాలని, ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన, నాణ్యమైన దిగుబడులు సాధిస్తూ లాభసాటి వ్యవసాయం చేయాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని బృగుబండలోని రైతుసేవా కేంద్రంలో బుధవారం రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. రైతును రాజు చేయటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ డబల్ ఇంజన్ సర్కార్ వల్ల రాష్ట్రం వేగంగా అభివృద్ధి జరుగుతుందన్నారు.ముందుగా వారు వ్యవసాయ మార్కెటింగ్, ఉద్యాన, మైక్రో ఇరిగేషన్ తదితర శాఖలు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను, సేంద్రీయ పంట ఉత్పత్తులను వారు పరిశీలించారు. అనంతరం రైతుల కు జింక్, బోరాన్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ కొమటినేని శోభారాణి, కొనికినేని సత్యనారాయణ, అన్నదాసు వెంకట్రామ య్య, శంకరరావు, మేకల పెదసాంబయ్య, తోట శ్రీను, గాడిదపాటి పరమయ్య, దుగ్గి పున్నయ్య, వరికూటి నాగరాజు, మక్కపాటి రామచంద్రరరావు, పసుపులేటి శివమల్లారెడ్డి, ఆళ్ల సాంబయ్య, కె.శ్రీనివాసరావు, బి.కేదార్‌నాథ్, ఏడీఏ రవిబాబు, ఏవో సుబ్బారెడ్డి, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కూటమి నాయకులు కృషి చేయాలి

సత్తెనపల్లి: 3వ వార్డులో ప్రజల సమస్యలుంటే కూటమి నాయకులు పరిష్కారానికి కృషిచేయాలని ఎమ్మెల్యే కన్నా అన్నారు. బుధవారం వార్డులోని ముఖ్య నాయకులు, సచివాలయ ఉద్యోగులతో ఆయన సమీక్షించారు. వార్డులో రూ.35లక్షలతో అభివృద్ధి ప నులు చేశామన్నారు. సమావేశంలో చౌట శ్రీనివాసరావు, దరువూరి నాగేశ్వరరావు, మస్తాన్‌వలి, పురుషోత్తంనాయక్, వెంకటకోటయ్య, నూర్‌బాషా జాన్ బాబు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

స్క్రబ్ టైఫస్ బారినపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎమ్మెల్యే కన్నా అన్నారు. ముప్పాళ్ళ మండలం రుద్రవరం, రాజుపాలెం మండలం కొత్తూరు ఆర్ఆర్ సెంటర్‌లో స్క్రబ్ టైఫస్ ఉనికి ఉన్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎంఅండ్‌హెచ్‌వో రవికి సూచించారు.

రైతులు పంటల మార్పిడిని అనుసరించాలి

● ఎంపీడీవో కోయా శ్రీనివాసరావు


అచ్చంపేటలో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

అచ్చంపేట, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రైతులు పంటమార్పిడి విధానం అనుసరించాలని ఎంపీడీవో కోయా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎస్కే జానీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కోయా శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు లాభసాటిగా ఉండేందుకు ప్రభుత్వం అందించే పలు రాయితీలను వివరించారు. కార్యక్రమంలో ఏవో వెంకటేశ్వర్లు, టీడీపీ మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పాటిబండ్ల బాపిరాజు, క్రోసూరు ఏఎంసీ వైస్ చైర్మన్ రాయుడు సాంబశివుడు, చల్లా అనూపకళ, టి.ఆంజనేయులు, ఎం.వెంకటరావు, పీఎస్ పంతులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

● క్రోసూరు: రైతులు వాతావరణం ఆధారంగా, నేల ఆరోగ్యం బట్టి పంటమార్పిడి చేస్తే నికర ఆదాయం పెరుగుతుందని తహసీల్దార్ నాగరాజు అన్నారు. బుధవారం క్రోసూరులోని ఆర్ఎస్‌కేలో జరిగిన రైతన్నా మీకోసం వర్క్‌షాపులో ఆయన మాట్లాడారు. గుడిపాడులో జరిగిన కార్యక్రమంలో ఏవో వీ వేణుగోపాల్, లాంఫాం శాస్త్రవేత్త శివారెడ్డి, వెటర్నరీ డాక్టర్ బాషా పాల్గొన్నారు. అందుకూరులో ఎంపీడీవో రవికుమార్ పాల్గొన్నారు.

● బెల్లంకొండ: మండల గ్రామాల్లో రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు ఎంపీడీవో అనిత, ఏవో అరుణకుమారి తెలిపారు. కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

● దాచేపల్లి: రైతులు సాగులో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని వక్తలు కోరారు. బుధవారం రైతన్నా మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ బెల్లంకొండ భారతీ బద్రి, బొమ్మిరెడ్డి నారాయణ, షేక్ అహమద, మునగ నిమ్మయ్య, అక్కినపల్లి బాలయ్య, పగడాల భాస్కరరావు, కొప్పుల నాగేశ్వరరావు, వెచ్చాల రవి, ఏవో వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

● విజయపురిసౌత్: మాచర్ల మండలం కంభంపాడులో బుధవారం ఏవో పావకుమారి ఆధ్వర్యాన రైతన్నా మీకోసం గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి మహేష్‌రెడ్డి, ఎంపీడీవో ఫణికుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, అంజినాయక్, అనంతలక్ష్మి, ఉద్యానవన సహాయకుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

● మాచవరం: పంచసూత్రాల కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని ఏవో రామమ్మ సూచించారు. బుధవారం మాచవరంలో ఆర్ఎస్‌కేలో రైతన్నా మీకోసం గ్రామసభలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో సొసైటీ చైర్‌పర్సన్ పసుపులేటి పూర్ణయ్య, పుసులూరి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

● రాజుపాలెం: మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న ఆర్ఎస్‌కేల్లో రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఏవో వెంకటనరసయ్య మాట్లాడుతూ మండలంలో 4 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేశామన్నారు.

సత్రశాల, సింగరుట్ల ఆలయాలకు రూ.4.66 కోట్లు విడుదల

రెంటచింతల, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో పలు ఆలయాల అభివృద్ధికి సీఎం చంద్రబాబు చొరవతో సీజీఎఫ్ నిధులు రూ.4కోట్ల 66లక్షల 66వేలు విడుదలయ్యాయని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి చెప్పారు. బుధవారం పాలువాయి జంక్షన్‌లో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్రశాల శ్రీగంగాభ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఆలయానికి రూ.3కోట్ల 33లక్షల 33వేలు, కారంపూడి మండలం సింగరుట్ల శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి రూ.కోటి 33లక్షల 33వేలు మంజూరుచేశారన్నారు. మంత్రి రామనారాయణరెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. పంగులూరి పుల్లయ్య, జూలకంటి అక్కిరెడ్డి, శివ, అబ్బిరెడ్డి, సుమంత్‌రెడ్డి, మందలపు హనిమిరెడ్డి, ప్రభురాజ్, బి.రామకృష్ణ, కావూరి నాగయ్య, నల్లబిరుదు నరసింహారావు, కోరే అంజి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాల బస్సులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

కారంపూడి, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాల బస్సులు నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామని మాచర్ల ఎంవీఐ శేషురెడ్డి హెచ్చరించారు. బుధవారం కారంపూడిలో స్కూల్ బస్సుల నిర్వహణ తీరుపై ఆరా తీశారు. 20కు పైగా ప్రైవేటు బస్సులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బస్సులో ఎమర్జెన్సీ డోర్స్, హేమర్స్ ఉంచాలన్నారు. పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకానికి దరఖాస్తులు

మాచర్ల రూరల్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): మాచర్ల మండలంలోని జడ్పీ, యూపీ పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల పోస్టుల నియామకానికి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఎంఈవో సురేష్ తెలిపారు. ప్రభుత్వం వీరిద్వారా ఖాళీలను భర్తీ చేయనుందని తెలిపారు. కొప్పునూరు, తాళ్లపల్లి జడ్పీహెచ్ఎస్‌లలో ఫిజికల్ సైన్స్, గన్నవరం యూపీలో బయోసైన్స్, సోషల్ స్టడీస్ పోస్టులకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు చెప్పారు.

● క్రోసూరు: అందుకూరు జడ్పీ హైస్కూల్లో బయోలాజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్‌కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో కృష్ణ ప్రకటనలో కోరారు. ఈనెల 5వ తేదీలోగా ఎంఈవో కార్యాలయంలో దరఖాస్తును అందజేయాలన్నారు. వివరాలకు 9492709505లో సంప్రదించాలన్నారు.

● రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాల్లోని పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ 9 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎంఈవో-2 శివనాగేశ్వరరావు చెప్పారు. ఈ నెల 5వ తేదీలోపు ఎంఈవో కార్యాలయంలో దరఖాస్తు అందజేయాలన్నారు.

ముఖేష్, ప్రణవి ద్వయానికి రజితం


రజిత పతక విజేతలు ముఖేష్, ప్రణవి

గుంటూరు(క్రీడలు) డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరుగుతున్న ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌లో నేలవల్లి ముఖేష్, ద్వారం ప్రణవిల జంట రజత పతకం సాధించింది. చివరి రోజైన బుధవారం జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్ టీం విభాగంలో వీరికి పతకం లభించింది. కేఎల్ వర్సిటీకి ప్రాతినిధ్యం వహించిన నేలవల్లి ముఖేష్ (గుంటూరు), ప్రణవి (ఒంగోలు)లు ఫైనల్‌లో పంజాబ్ యూనివర్సిటీ (చండీఘర్) జంట ఒలింపియన్ సరబ్ జ్యోత్ సింగ్, అంతర్జాతీయ క్రీడాకారిణి పాలక్ గులియాతో హోరా హోరీ తలపడ్డారు. స్కోర్ 15/15 ఉండగా చివరి షాట్ కు ముందు పంజాబ్ యూనివర్సిటీ కోచ్ టైమ్ ఔట్ తీసుకోని వీరి ఏకాగ్రతను దెబ్బ తీయడంతో చివరి 2 పాయింట్లు కోల్పోయి 17/15తో రజతంతో సరిపెట్టుకున్నారు. యూనివర్సిటీ గేమ్స్‌లో ముఖేష్‌కు ఇది మూడో పతకం. షూటింగ్‌లో మొత్తం 4 పతకాలతో కేఎల్ యూనివర్సిటీ 4వ స్థానంలో నిలిచింది. ముఖేష్, ప్రణవిలను రాష్ట్ర రైఫిల్ అసోసియేషన్ కార్యదర్శి డి.రాజకుమార్, వర్సిటీ స్పోర్ట్స్ విభాగం డీన్ కాకర్ల హరికిషోర్, పీడీలు గుంటి గౌతం, శ్రీహరి అభినందించారు.

విద్యుత్ శాఖ ఈఈగా నాగేశ్వరరావు

గుంటూరు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): గుంటూరు టౌన్ 1 విద్యుత్ ఈఈ టి.శ్రీనివాసబాబు పదోన్నతిపై ఎస్ఈగా విజయవాడలోని కార్పొరేట్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ పోస్టుకు టెక్నికల్ ఈఈగా వ్యవహరిస్తున్న పి.నాగేశ్వరరావును ఇంచార్జిగా నియమిస్తూ సీఎండీ పి.పుల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు టౌన్ 1 ఆపరేషన్ డివిజన్ ఈఈ పోస్టుకు తీవ్రస్థాయిలో రాజకీయ ఒత్తిళ్లు రావడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ శాఖ వర్గాల్లో చర్చ నడుస్తోంది. కాగా రోజుల వ్యవధిలోనే కొత్త ఈఈ నియామకం జరుగుతుందని చెబుతున్నారు.





నో.. సైలెన్స్

- బైక్ సైలెన్సర్లను ఇష్టానుసారం మారుస్తున్న ఆకతాయిలు
- గుండెలు హడలేలా విపరీత, వింత శబ్దాలు
- పాదచారులు, స్థానికులకు తీవ్ర అసౌకర్యం
- మోత మోగిస్తున్నా పట్టించుకోని రవాణ శాఖ
- విపరీత శబ్ద కాలుష్యంతో అనారోగ్య సమస్యలు



గుంటూరు(తూర్పు), డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): రోడ్డుపై ప్రశాంతంగా వెళ్తున్న సమయంలో బాణ సంచా పేలినట్లు, జంతువులు అరిచినట్లు శబ్దాలు.. ఒక్కసారిగా గుండెలు జల్లుమని.. హడలి అటు చూస్తూ.. బైక్ సైలెన్సర్లతో ఆకతాయిల ఆగడాలు కనిపిస్తాయి. అంతులేని అతివేగం.. ప్రాణాలు హరించే సర్పంలా ద్విచక్రవాహనంపై మెలికలు తిరుగుతున్న లెక్కలేని తనం దర్శనమిస్తుంది. విచ్చలవిడితనంతో ప్రవర్తించే వీరంతా విద్యార్థులు, బాధ్యతలేని మైనర్లు, యువతే. వారిని ఎవరైన ప్రశ్నిస్తే గొడవకు దిగుతారు.. కొట్లాడుతారు. నగరంలో సైలెన్సర్లు మార్చి.. భారీ శబ్దాలతో మోత మోగించే ద్విచక్ర వాహనాల సంఖ్య భారీగా పెరిగింది. దీంతో శబ్ద కాలుష్యంతో పాటు ఆనారోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయి. ట్రాఫిక్, రవాణ శాఖలు వీరిని పట్టించుకోకపోవడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు.

● ఖరీదైన సైలెన్సర్లు

షోరూంలలో కొనుగోలు చేసిన బైక్‌లను యువత సైలెన్సర్లను మార్చి భారీ శబ్దాలను వెలువరించే పరికరాలను అమర్చుతున్నారు. వీటి ఖరీదు రూ.5 వేలు నుంచి రూ.15 వేలు, వింత శబ్దాలు వినబడే కొన్ని సైలెన్సర్లు రూ.40 వేల వరకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. షైల్‌బోర్, కాక్‌టైల్ షార్మర్, డాల్ఫిన్, డెవిల్, మెగాఫోన్, క్రాకర్, రాకెట్ ఇతర పేర్లతో వీటిని అమ్ముతున్నారు. వీటికి ఎటువంటి అనుమతులు లేనప్పటికి యథేచ్ఛగా విక్రయాలు జరుగుతున్నాయి. అధికారులు తనిఖీలు చేపట్టడం లేదు. వ్యాపారులపై చర్యలూ తీసుకోవడం లేదు.

● ఆరోగ్య సమస్యలు

60 డెసిబుల్స్‌లోపు శబ్దం వింటే ఎటువంటి ఇబ్బందులు ఉండవు. 100 డిసిబుల్స్ దాటితే గుండె జబ్బులు ఉన్నవారిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. తలనొప్పి, బ్రెయిన్ స్ట్రోక్ ఉన్న వారికి విపరీతమైన తలనోప్పి, చికాకు, చర్మ సంబంధిత వ్యాధులు తలెత్తుతాయి. 160 డెసిబుల్ శబ్దం దాటితే వినికిడి కణాలపై ప్రభావం చూపుతుంది. నరాలు దెబ్బతిని పాక్షిక వైకల్యం కలుగుతుంది. 190 డెసిబుల్ దాటితే కర్ణభేరి పగిలిపోతుంది. తద్వారా శాశ్వతంగా వినికిడి శక్తి కోల్పోతారని వైద్యులు చెబుతున్నారు.

● శబ్ద కాలుష్యాలపై కేసులు

శబ్ద కాలుష్య కారుకులైన వాహనదారులపై మోటారు వాహన చట్టం 1968 సెక్షన్ ప్రకారం 190(2) ప్రకారం రవాణ, పోలీసు అధికారులు కేసులు నమోదు చేస్తారు. తొలిసారి కేసు అయితే రూ 1,000 జరిమానా, రెండోసారి పట్టుబడితే రూ.2వేలుతో పాటు కఠిన చర్యలకు సిఫారుసు చేస్తారు. మరోసారి దొరికితే డ్రైవింగ్ లెసెన్సు రద్దు చేసి, వాహనాన్ని సీజ్ చేస్తారు. మోటారు కంపెనీ ఉత్పత్తి చేసిన బైకులకు విడి పరికరాలు మార్చడం చట్ట రీత్యా నేరమన్న విషయాన్ని వాహనదారులు గుర్తుంచుకోవాలి. తప్పనసరి సమయంలో సైలెన్సర్ మార్చే సమయంలో దుకాణదారులు విధిగా సీ బుక్ కాపీ తీసుకోవాలి.

● సైలెన్సర్ మార్చుకోవాలంటే..

ద్విచక్ర వాహనానికి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత సామర్థ్యం కలిగిన సైలెన్సరును అమర్చుకోవాలి. గుర్తింపు పొందిన కంపెనీలు నిర్ణీత డెసిబుల్ శబ్దాన్ని వెలువరించే ప్రమాణాలతో సైలెన్సర్లను ఉత్పత్తి చేస్తాయి. 60 డెసిబెల్స్ వరకు శబ్దం వినేలా వీటిని తయారు చేస్తారు. వాటికి మాత్రమే అధికారులు అనుమతి ఇస్తున్నారు. సాధారణ మనిషి కూడా ఈ శబ్ధాన్ని వినగలగుతాడు.

ప్రత్యేక డ్రైవ్ చేపడతాం

బైక్ సైలెన్సర్లపై ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నాం. గతంలో పట్టుబడిన సైలెన్సర్లను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశాం. మరోసారీ తనిఖీలు నిర్వహించి.. సైలెన్సర్లును స్వాధీనం చేసుకుంటాం. భారీ జరిమానాలు విధిస్తాం. వరుసగా పట్టుబడితే వాహనాన్ని సీజ్ చేస్తాం. వీటిని అమ్మే డిస్ట్రిబ్యూటర్లు, వ్యాపారులకు ప్రత్యేక సమావేశం నిర్వహించి, నిబంధనలు వివరిస్తాం. ఆ తరువాతే కుడా అమ్మకాలు జరిపితే కేసులు నమోదు చేస్తాం.



- కే సీతారామిరెడ్డి, జిల్లా ఉప రవాణా కమిషనర్



రెండో విడత
భూసమీకరణకు శ్రీకారం

(5వ పేజీ తరువాయి)

సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. అమరావతి మాస్టర్ ప్లాన్ ప్రకారం రాజధానిలో 30 శాతం బ్లూ అండ్ గ్రీన్ ఉండేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ట్రంక్ రోడ్లు, ఎల్పీఎస్ జోన్లలో రోడ్లకు ఇరువైపులా, డివైడర్ మధ్య, రిజర్వాయర్ల చుట్టూ పచ్చదనం పెంపొందించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఈ పనులన్నీ జనవరి నెలాఖరు నుంచి ప్రారంభిస్తామన్నారు.

రైతుల ప్లాట్ల రిజిస్ట్రేషన్లు వేగవంతం

రాజధానికి భూములిచ్చి ప్లాట్లు పొందిన రైతులను వెంటనే రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని ఫోన్ల ద్వారా సమాచారం ఇస్తున్నట్లు మంత్రి చెప్పారు. మొత్తం 29,233 మంది రైతులకు 69,421 ప్లాట్లు కేటాయించగా కేవలం 2,168 మంది మాత్రమే 7,743 ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉందన్నారు. లంక అసైన్డ్ ప్లాట్లకు సంబంధించి ఇంకా 157 మంది రైతులకు 295 ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందన్నారు. కొంతమంది రైతులు రిజిస్ట్రేషన్ కోసం మరింత సమయం కావాలని కోరుతున్నారని, ఇంకా రైతులకు 719 ఎకరాల మేర ప్లాట్లు కేటాయించాల్సి ఉందని తెలిపారు.

మరింత భూమి అవసరం

రాజధానిలో రెండో దశ ల్యాండ్ పూలింగ్‌లో 16,666 ఎకరాల మేర సమీకరణకు ఇప్పటికే ప్రభుత్వం జీవో జారీ చేసిందని మంత్రి నారాయణ చెప్పారు. ఈ భూమి రైల్వే ట్రాక్, రైల్వే స్టేషన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, స్పోర్ట్స్ సిటీ కోసం సమీకరిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, స్మార్ట్ ఇండస్ట్రీస్ కోసం మరికొంత భూమి అవసరం అవుతుందని, దీనికి సంబంధించి అధికారులతో కసరత్తు జరుగుతోందని మంత్రి చెప్పారు. గతంలో మాదిరిగా ల్యాండ్ పూలింగ్‌పై రైతులకు ఏదైనా సమస్యలు ఉంటే పరిష్కరించేలా సీఆర్డీఏ కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

నాలుగు గ్రామాలకు మినహాయింపు

సీఆర్‌డీఏ నుంచి కొన్ని అధికారాలను మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు ప్రభుత్వం బదిలీ చేసింది. పెనుమాక, నవులూరు, నిడమర్రు, ఉండవల్లి గ్రామాలను మినహాయించి మిగిలిన ఏరియాకు మాత్రమే ఈ అధికారాలను బదలాయించింది. సీఆర్‌డీఏ చట్టంలోని వివిధ సెక్షన్ల కింద బిల్డింగ్ పర్మిషన్లు, లేఅవుట్ అనుమతులు, క్వారీయింగ్, పెట్రోలు బంకులు, ఫిల్లింగ్ స్టేషన్లు, సినిమా థియేటర్లకు ఎన్‌వోసీల జారీ, అనుమతి పొందిన లేఅవుట్లలో ప్లాట్ల సబ్ డివిజన్‌కు కమిషనర్‌కు అధికారాలను ఇచ్చింది. అలానే సర్వే చేసే అధికారం, సరిహద్దుల నిర్ణయంపైనా అధికారాన్ని కేటాయించింది. ప్రొవిజనల్ ఆదేశాల జారీ, షోకాజ్ నోటీసులు, కూలివేతకు ఆదేశాలు ఇవ్వొచ్చు. ఏదైనా నిర్మాణాలను నిలుపుదల చేయొచ్చు.

అడవి బిడ్డల ప్రతిభకు వేదిక

- కేఎల్‌యూలో ఘనంగా ఉద్భవ్-2025
- ప్రారంభించిన కేంద్ర మంత్రి జువల్ ఓరమ్
- గొప్ప మార్పునకు నాంది: మంత్రి సంధ్యారాణి
- ఆకట్టుకున్న గిరిజన విద్యార్థుల నృత్యాలు


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖామంత్రి జువల్ ఓరమ్


సంప్రదాయ వాద్యాన్ని ఊదుతున్న కేంద్ర మంత్రి జువల్ ఓరమ్

తాడేపల్లి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మరో అద్భుతమైన వేడుకకు రాష్ట్రం వేదికైంది. గిరిజన విద్యార్థుల ఆట పాటలు, సంస్కృతి, సాంప్రదాయాలు ఒకే వేదికపై కనువిందు చేశాయి. అడవి బిడ్డలలో దాగిన ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పే.. 6వ జాతీయ ఉద్భవ్ 2025 ఉత్సవాలను బుధవారం కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరమ్ జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. తొలుత కేంద్ర మంత్రికి ఈఎంఆర్ఎస్ విద్యార్థులు గిరిజన సాంప్రదాయాల నడమ స్వాగతం పలికారు. గిరిజన సంస్కృతి, కళలను ప్రోత్సహించడమే లక్ష్యంగా కేఎల్‌యూలో మూడు రోజుల పాటు ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జాతీయ స్థాయి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఈఎంఆర్ఎస్) సాంస్కృతిక ఉత్సవాలు ఏపీలో తొలిసారిగా జరుగుతున్నాయి. 22 రాష్ట్రాల నుంచి 1647 మంది ఆరు నుంచి 12వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులు విచ్చేశారు. ఏపీలోని 28 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి ఎంపికైన 110 మంది ప్రతిభావంతులు తమ ప్రతిభాపాటవాలు ప్రదర్శించనున్నారు. ఉత్సవాల ప్రారంభం అనంతరం వేదికపై కేంద్ర మంత్రి జువల్ ఓరమ్ మాట్లాడుతూ.. గిరిజన చిన్నారులు అన్ని రంగాల్లో రాణించాలని, అడవి బిడ్డల్లో దాగి ఉన్న ప్రతిభ ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఉద్భవ్ ఉత్సవాలు వేదికగా నిలవడం సంతోషకరమన్నారు. గిరిజన వ్యవహారాల శాఖకు వాజ్‌పేయి హయాంలోనే నామకరణం జరిగిందని గుర్తుచేశారు. ఐదేళ్ల గిరిజన సాంస్కృతి ఉత్సవాల సమయంలో తానే కేంద్ర మంత్రిగా ఉండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జవహర్ నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు సైనిక్ స్కూళ్ల తరహాలోనే ఈఎంఆర్ఎస్ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి ఓరమ్ స్పష్టం చేశారు. ఉద్భవ్ అంటే హృదయాంతరాల నుంచి బయటకు తీయడం అని, అందుకే ఈ ఉత్సవాలకు ఆ పేరు పెట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గిరిజన స్టాళ్లను ఆయన పరిశీలించారు. అరకు కాఫీ స్టాల్‌ను సందర్శించారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి కేంద్ర మంత్రికి వేంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న ఏపీ ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి ప్రశంసించారు.

ఉద్భవ్.. గొప్ప మార్పునకు వేదిక

ఉద్భవ్ వేడుక కాదని, గొప్ప మార్పునకు వేదికని రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. సభలో ఆమె మాట్లాడుతూ చిన్నారుల్లో ప్రతిభ, సృజనాత్మకతను బయటకు తీసి విశ్వాసం నింపాలన్నదే లక్ష్యమన్నారు. కొత్త పరిచయాలు, కొత్త సాంప్రదాయాలు తెలుసుకునే అవకాశం ఈ ఉద్భవ్ వల్ల సాధ్యపడుతుందన్నారు. 405 ఈఎంఆర్ఎస్ స్కూళ్ల నుంచి 1647 మంది తరలివచ్చారని, ఏపీ నుంచి 110 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారన్నారు. గిరిజనుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో దేశవ్యాప్తంగా చిన్నారులు ఈ వేడుకలో పాల్గొనడం విశేషమన్నారు. వెనుకబడిన వర్గాలకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. ఏపీకి మరిన్ని ఈఎంఆర్ఎస్ స్కూళ్లను మంజూరు చేయాలని కేంద్రమంత్రిని కోరారు. నెస్ట్ కమిషనర్ అజిత్‌కుమార్ శ్రీవాత్సవ్ మాట్లాడుతూ ఈ కళా ఉత్సవాలుకు తొలిసారి ఏపీ వేదికగా నిలిచిందన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి ఎం.మల్లికార్జున నాయక్ మాట్లాడుతూ 28 లక్షల మంది గిరిజనులు ఉన్న ఏపీలో ఈ ఉద్భవ్ ఉత్సవాలకు ఆతిథ్యమిస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ, లిడ్‌క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ హసన్ బాషా, నెస్ట్ కమిషనర్ అజిత్‌కుమార్ శ్రీవాత్సవలను సత్కరించారు. గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సదా భార్గవి, గురుకులం కార్యదర్శి ఎం.గౌతమి, నెస్ట్ జేసీ బిపిన్ చంద్రరటూరి, కేఎల్‌యూ డీన్ ప్రొఫెసర్ జీపీఎస్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్యాలు

వడ్డేశ్వరం కేఎల్‌యూ దేశ నలు మూలల నుంచి వచ్చిన ఏకలవ్య గురుకుల మోడల్ పాఠశాలల విద్యార్థులతో సందడిగా మారింది. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా చిన్నారులు నృత్యాలు ప్రదర్శించారు. వక్తృత్వం, రచన, చిత్రకళలు వంటివి నిర్వహించారు. తొలిరోజు ఉత్సవాలు ఘనంగా జరిగాయి.


సాంస్కృతిక కార్యక్రమాలు





స్క్రబ్ టైఫస్.. కలకలం

(5వ పేజీ తరువాయి)

బాధితుల ఇళ్లను సందర్శించి చికిత్స సమయంలో చేసిన వైద్య పరీక్షల గురించి ఆరా తీశారు. రుద్రవరం గ్రామానికి చెందిన జ్యోతి నవంబరు 1న పొలం పనులకు వెళ్లగా గుర్తు తెలియని పురుగు కుట్టింది. అప్పుడు సహజంగా ఏదో కుట్టిందిలే అని ఆమె పట్టించుకోలేదు. కొద్ది రోజులకు జ్వరం, ఒళ్లు నొప్పులు, శ్వాస, జీర్ణకోశ సమస్యలతో ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందగా జ్వరం తగ్గినా వాంతులు, విరోచనలు ప్రారంభమయ్యాయి. పురుగు కుట్టిన చోట దద్దులు వచ్చి పుండు ఏర్పడి తీవ్ర అనారోగ్యానికి గురైంది. గమనించిన కుటుంబసభ్యులు సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడి వైద్యులు గుంటూరుకు తీసుకెళ్లాలని సూచించారు. కాని కుటుంబసభ్యులు జ్యోతిని మంగళగిరిలోని ఎయిమ్స్‌కు తీసుకువెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె రక్తనమూనాలను పరీక్షించగా స్క్రబ్ టైఫస్ వ్యాధి పురుగు కుట్టడం వల్ల అరుదైన వ్యాధి లక్షణాలతో మృతి చెందినట్లు వైద్యులు గుర్తించారు. దీంతో సత్తెనపల్లి మలేరియా యూనిట్ అధికారి చంద్రశేఖర్ బుధవారం గ్రామంలో పర్యటించి వివరాలు ఆరా తీశారు. ఇదే లక్షణాలతో మృతి చెందిన రాజుపాలెంలోని పులిచింతల పునరావాస కేంద్రానికి చెందిన నాగమ్మ నివాస గృహం వద్దకు వెళ్లిన డాక్టర్లు రవితేజానాయక్, పౌల్ రవి, వైద్య సిబ్బంది కుటుంబసభ్యుల నుంచి వివరాలు సేకరించారు. ఆమె ఇంటి పరిసరాల్లోని వారి నుంచి రక్త నమూనాలు సేకరించారు. ఆ తర్వాత చికిత్స పొంది కోలుకున్న కొత్తూరు గ్రామానికి వెళ్లి సాలెమ్మను విచారించారు.

ప్రాణాంతకం కాదు : డీఎంహెచ్‌వోలు

స్క్రబ్ టైఫస్ వ్యాధి అనేది ప్రాణాంతకం కాదని గుంటూరు, పల్నాడు డీఎంహెచ్‌వోలు డాక్టర్ కే విజయలక్ష్మి, డాక్టర్ రవి తెలిపారు. నల్లిని పోలిన చిన్న కీటకం స్క్రబ్ టైఫస్ అన్నారు. ఈ కీటకం కుడితే జ్వరం, వంటి నొప్పులు, కడుపు నొప్పి ఎక్కువగా ఉంటుందన్నారు. డాక్సీసైక్లిన్ అనే టాబ్లెట్ వేసుకుంటే వ్యాధి వెంటనే తగ్గుతుందన్నారు. స్క్రబ్ టైఫస్ కాటుతో సోకే బ్యాక్టీరియా ప్రభావాన్ని గుర్తించేందుకు గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో ప్రయోగశాల ఉందని తెలిపారు. పాజిటివ్‌గా గుర్తిస్తే చికిత్స అందిస్తారని తెలిపారు. పొలంలో పనిచేసే సమయంలో ఏదైనా పురుగులు కుట్టినట్టు అనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

రేపల్లె - మచిలీపట్నం రైల్వే లైన్ సర్వేకు డీపీఆర్

- లోక్‌సభలో ప్రకటించిన మంత్రి అశ్విని వైష్ణవ్

గుంటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రేపల్లె, మచిలీపట్నం ప్రాంతాల ప్రజల చిరకాల కోరిక రైలు మార్గం డీపీఆర్ కోసం.. ఫీల్డ్ సర్వే చేపట్టినట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. ఎంపీ బాలశౌరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. 45.30 కిలోమీటర్ల పొడవునా ఈ రైలు మార్గం నిర్మించాల్సి ఉంటుందని, దీంతో పాటే రేపల్లె - బాపట్ల కొత్త రైలు మార్గం(46 కిలోమీటర్లు) సర్వే చేపట్టడానికి డీపీఆర్ మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

రెడ్డిపాలెం గూడ్స్‌షెడ్‌కు ఈసీఆర్‌టీ హోదా

రెడ్డిపాలెం గూడ్స్ షెడ్డుని ప్రత్యేక కంటైనర్ రైల్ టెర్మినల్‌గా నోటిఫై చేసినట్లు గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ సుదేష్ణ సేన్ తెలిపారు. అమరావతి రాజధానికి సమీపంలో ఈ టెర్మినల్ ఉండటం, భవిష్యత్తులో లాజిస్టిక్ హబ్ కూడా ఏర్పాటు కానుండటంతో దక్షిణ మధ్య రైల్వే కంటైనర్ రవాణ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుత గూడ్స్ రవాణాతో పాటు కంటైనర్ ట్రాఫిక్‌ని కూడా ఇకపై రెడ్డిపాలెం గూడ్స్ షెడ్డు నిర్వహిస్తుందని చెప్పారు. దీంతో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రవాణ సదుపాయాలను ఈ కంటైనర్ టెర్మినల్ అందుబాటులోకి తీసుకొస్తుందన్నారు. ప్రస్తుతం మిర్చి టిక్కీలు కంటైనర్ల ద్వారా చెన్నై పోర్టుకు రవాణా అవుతున్నాయన్నారు. కంటైనర్ టెర్మినల్ వల్ల రెడ్డిపాలెం గూడ్స్ షెడ్డు నుంచి సులభతరంగా చెన్నై పోర్టుకు చేర్చే అవకాశం ఉంటుందన్నారు.

కేజేఎస్ఎస్ సేవలు అభినందనీయం

- ఎన్నారై డాక్టర్ పోసాని వెంకటప్పయ్య

గుంటూరు(తూర్పు), డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ బాలికా విద్యను ప్రోత్సహిస్తున్న కమ్మ జన సేవ సమతి (కేజేఎస్ఎస్) సేవలు అభినందనీయమని ఎన్నారై, డాక్టర్ పోసాని వెంకటప్పయ్య పేర్కొన్నారు. పలువురు ఎన్నారైలు సమీకరించిన రూ.25 లక్షల విరాళాన్ని బుధవారం కుందుల రోడ్డులోని కమ్మ బాలికల వసతి గృహంలో సమితి అధ్యక్షుడు మల్లెల హరేంద్రనాథ్ చౌదరికి అందజేశారు. అనంతరం వెంకటప్పయ్య ప్రసంగిస్తూ ఎన్నారైలు పోసాని పార్థసారథి రూ.5లక్షలు, పోసాని వినీత్ ఆదిత్య రూ.5లక్షలు, పార్థసారథి రూ.5లక్షలు, పోసాని శివకుమారి, సౌజన్య రూ.10లక్షలు మొత్తం రూ.25లక్షల నగదు చెక్కును అందజేసినట్లు చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన హరేంద్రనాథ్ చౌదరి మాట్లాడుతూ దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం వెంకటప్పయ్యను సమితి సభ్యులు ఘనంగా సత్కరించారు. ఎన్నారై ప్రభాకరరావు, సమితి కార్యదర్శి కన్నెగంటి బుచ్చయ్య చౌదరి, సంయుక్త కార్యదర్శులు రాయపాటి గోపాలకృష్ణ, ఘంటా పున్నారావు, వడ్లమూడి శివరామకృష్ణయ్య, కరణం పట్టాభి సీతారామరావు, మర్రిపూడి సీతారాయ్య, గౌరవ సలహాదారు వంకాయలపాటి బలరామకృష్ణయ్య, పెద్ది సాంబశివరావు పాల్గొన్నారు.


మల్లెల హరేంద్రనాథ్ చౌదరికి చెక్కును అందజేస్తున్న డాక్టర్ పోసాని వెంకటప్పయ్య


కొల్లిపర సమీపంలో ధాన్యంపై కప్పిన పట్టాలపై నిలిచిన వర్షపు నీరు

ప్రకృతి దోబూచులాట


కొల్లిపర మండలం తూములూరు సమీపంలో ధాన్యాన్ని గోతాలకు ఎత్తుతున్న కూలీలు


కొల్లిపరలో వర్షానికి ధాన్యంపై పట్టలు కప్పుతున్న రైతులు

కొల్లిపర, వేమూరు డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) ప్రకృతి రైతులతో దోబూచులాడుతోంది. రెండు రోజుల నుంచి వర్షం తగ్గడంతో పాటు ఎండవచ్చింది. మళ్లీ వెంటనే బుధవారం మబ్బులు కమ్ముకొచ్చి వర్షం కురిసింది. దీంతో వరి ధాన్యాన్ని రక్షించుకోవటానికి అన్నదాతలు ఉరుకులు పరుగులు తీశారు. ధాన్యరాసులను కాపాడుకునేందుకు పట్టాలు కప్పడం రైతులకు దినచర్యగా మారింది. ఉదయం ఎండ రావడం మధ్యాహ్నం నుంచి మబ్బులు కమ్ముకువచ్చి వర్షం పడడంతో రైతులు పడుతున్న శ్రమ మొత్తం నీరుగారిపోతోంది. కొల్లిపర మండలంలో సిరిపురం, అత్తోట, అత్తోట యాదవపాలెం, కుంచవరం, దంతలూరు గ్రామాల్లో వరి పంట ఎక్కువ శాతం కోతలు కాలేదు. భారీ వర్షం పడితే పంట ఎక్కడ దెబ్బతింటుందేమోనని.. వర్షాన్ని కూడా లెక్కచేయకుండా యంత్రాలతో నూర్పిళ్లు పూర్తి చేస్తున్నారు. బుధవారం తెల్లవారు జామున ఒక్కసారిగా మబ్బులు కమ్ముకొచ్చి వర్షం పటడంతో రైతులు హడావిడిగా ధాన్యాన్ని పట్టాలు కప్పి రక్షించుకున్నారు. కొన్ని చోట్ల రైతులు ఆరబెట్టిన ధాన్యం కురిసిన వర్షానికి పూర్తిగా తడిచిపోయింది.

ఉరుకులు పరుగులు

వేమూరు మండలంలో.. మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ఆరబోసిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతుల పాట్లు అంతా ఇంతా కాదు. ధాన్యం రాసులపై పట్టాలు కప్పి చుట్టు నీళ్ల నిలవకుండా ఉండేందుకు జాలు చేశారు. మరికొన్ని చోట్ల హడావుడిగా ధాన్యాన్ని గోతాలు కట్టారు. కొన్ని ధాన్యం బస్తాలు వర్షానికి తడిసిపోయాయి. కోతకు సిద్ధంగా ఉన్న వరి పైరు పూర్తిగా నేల వాలిపోయింది.


వేమూరులో వర్షానికి తడిసిన ధాన్యం బస్తాలు


వేమూరు: పోతుమర్రులో ధాన్యం తడవకుండా పట్టాలు కప్పుతున్న రైతులు

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

రామలింగేశ్వరస్వామి దేవాలయానికి రూ.2.66 కోట్ల నిధుల విడుదల

వినుకొండ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): వినుకొండ కొండపై ఉన్నశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి రూ.2.66కోట్లు నిధులు విడుదలైనట్లు ప్రభుత్వ చీఫ్‌విప్ కార్యాలయ సిబ్బంది బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీవీ ఆంజనేయులు విజ్ఞప్తి మేరకు రామలింగేశ్వరస్వామి దేవాలయ గుడి నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో పాటు దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నిధులు విడుదల చేశారని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారికి వినుకొండ ప్రజల తరఫున జీవీ ఆంజనేయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సాదాసీదాగా మండల పరిషత్ సమావేశం

నాదెండ్ల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నాదెండ్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ఆయా శాఖల అధికారులు కూడా గైర్హాజరవ్వటంతో ఎంపీడీవో శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గైర్హాజరైన వారికి మెమోలు ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీపీ టి.రాణి మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావే శంలో డిప్యూటీ తహసీల్దార్ సాల్మన్, ఏవో శ్రీలత, ఎంపీటీసీలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆరుగురు జూదరుల అరెస్టు

నరసరావుపేట రూరల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇసప్పాలెంలో పేకాట శిబిరంపై నరసరావుపేట రూరల్ పోలీసులు సోమవారం రాత్రి దాడిచేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.8100 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ కిషోర్ తెలిపారు.

చిలకలూరిపేటలో 8 మంది...

● చిలకలూరిపేట: పట్టణంలోని సుభానీనగర్‌లో 8మంది జూదరులను అర్బన్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వారి నుంచి రూ.14వేలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధి హామీ జాబ్ కార్డులు ఇప్పించండి

నూజెండ్ల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): తమకు రేషన్ కార్డులు, ఉపాధి హామీ జాబ్ కార్డులు ఇప్పించాలని బుధవారం కమ్మవారిపాలెం ఎస్టీ కాలనీ వాసులు ఉన్నతాధికారులను వేడుకున్నారు. ఎస్టీ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక అధికారులు వరద సుబ్బారావు, డ్వాక్రా పీడీ సిద్దలింగమూర్తి ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు అక్కడ పర్యటించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.ఉమాదేవి, ఆర్ఐ సైదా, ఏపీవో ఆంజనేయరాజు, మండల పార్టీ అధ్యక్షుడు గంగినేని రాధాకృష్ణమూర్తి, కంచుమాటి నరేష్, ఉపాధి హామీ ఎఫ్ఏ ఎస్.శ్రీకాంత్, ప్రసాదు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

వినుకొండ టౌన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మార్కాపురం రోడ్డులో డ్రెయినేజీ పనులను వెంటనే పూర్తిచేసి వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని మాల మహానాడు నాయకులు మున్సిపల్ కమిషనర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న డ్రెయినేజీ పనులు పూర్తి చేయాలని, రోడ్లపై ఆవుల సంచారాన్ని అరికట్టాలని, అంబేడ్కర్ విగ్రహాల ప్రాంగణాలను శుభ్రం చేయించాలని కోరారు. కార్యక్రమంలో మాల మహానాడు పలనాడు జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్రు విజయ్, వినుకొండ పట్టణ టౌన్ అధ్యక్షుడు రాయని చిన్న, ట్రెజరరీ పి.రమేష్, యేసయ్య పాల్గొన్నారు.

బూత్ వ్యవస్థ పటిష్ఠతకు కార్యాచరణ: మద్దిరాల గంగాధర్

బొల్లాపల్లి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మూగచింతలపాలెంలో టీడీపీ బలహీనంగా ఉన్న 57వ పోలింగ్ బూత్‌కు పరిశీలకులుగా నియమితులైన రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ బుధవారం ఆ బూత్‌ను సందర్శించారు. బూత్ కన్వీనర్లు, యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జులు, ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో బొడ్డపాటి కోటయ్య, ఏసోబు, రావూరి నారాయణ, కోటేశ్వరరావు, ఏడుకొండలు, నాసర్ బాబు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

నరసరావుపేట టౌన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి.శ్యామ్ కుమార్ మాట్లాడుతూ, సెల్ ఫోన్‌లలో వస్తున్న నకిలీ మెసేజ్‌ల గురించి వాటి బారి నుంచి తప్పించుకునేందుకు మెళకువలను తెలియజేశారు. సదస్సుకు సంఘం ప్రెసిడెంట్ మానం సుబ్బారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు లంకా రంగనాయకులు, సెక్రటరీ సీనీ ఆదెయ్య, ట్రెజరర్ ఎంఎ్ ఎఆర్‌కే ప్రసాద్, జాయింట్ సెక్రటరీ పచ్చల నాగభూషణం, వైఎస్ ప్రెసిడెంట్ పూనాటి సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ముగిసిన వర్క్‌షాప్

నరసరావుపేట టౌన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పట్టణం రావిపాడు రోడ్డులో ఉన్న వాగ్దేవి డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న ఐబీఎం వర్క్‌షాప్ బుధవారం ముగిసిందని ప్రిన్సిపాల్ కపిలవాయి విజయ్‌కుమార్ తెలిపారు. ప్రముఖ ట్రైనర్ కానూరి బాల వీర నాగ దశరథ్ ముఖ్యఅతిథిగా హాజరై ఏఐ మీద ఐబీఎం సర్టిఫికేషన్ కోర్సును పది రోజుల పాటు నిర్వహించారని చెప్పారు. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు కృత్రిమ మేధస్సు అభివృద్ధి, వినియోగం, భవిష్యత్ అవకాశాల గురించి వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, చైర్మన్ కాట్ల రామకోటేశ్వరరావు, డైరెక్టర్లు ఓగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వరరావు, సుధా సురేష్‌బాబు, పాశం కృష్ణారావు, ఇస్కెపల్లి కృష్ణకిషోర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

● చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



సభలో మాట్లాడుతున్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

ఈపూరు డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రైతును రాజును చేసేందుకు కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. రైతన్నా మీ కోసం కార్యక్రమం బుధవారం మండలంలోని గోపువారిపాలెంలో జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం రాయితీ ఇచ్చి పండ్ల తోటలు, ఆయిల్ పామ్ తోటలను సాగు చేసేందుకు ప్రోత్సహిస్తోందన్నారు. అనంతరం గ్రామంలో రూ.32లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ భవనాన్ని జీవీ ఆంజనేయులు శంకుస్థాపన చేశారు. అలాగే రూ.15లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ మక్కిన మల్లికార్జునరావు, నియోజకవర్గ జనసేన నాయకుడు నిశ్శంకరరావు శ్రీనివాసరావు, ఎంఎస్ఎంఈ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రాపర్ల జగ్గారావు, సర్పంచ్ గోనుగుంట్ల శ్రీనివాసరావు, అంగులూరు, ఈపూరు సొసైటీ చైర్మన్లు టి.బాలయ్య, విడపలపాటి హనుమయ్య, సొసైటీ డైరెక్టర్ అయినాల కోటేశ్వరరావు, ఏడీఏ రవికుమార్, ఏవో రామారావు, తహసీల్దార్ ఏ.నళిని, ఎంపీడీవో ఏ.ఉమాదేవి, రైతులు పాల్గొన్నారు.

రైతులకు ప్రభుత్వం చేయూత: ఎమ్మెల్యే అరవింద బాబు

రొంపిచర్ల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రైతులకు కూటమి ప్రభుత్వం చేయూతనిస్తోందని ఎమ్మెల్యే డా. చదలవాడ అరవిందబాబు అన్నారు. మండలంలోని సంతగుడిపాడులో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రభుత్వం రైతులకిస్తున్న రాయితీలు, పథకాలను వివరించారు.

పంచసూత్రాలతో వ్యవసాయ రంగం అభివృద్ధి: ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల నుంచి పుట్టిన పంచసూత్రాల అమలుతో రాష్ట్ర వ్యవసాయ రంగం కొత్తపుంతలు తొక్కుతుందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం అన్నారు. మారుతున్న ఆహారపు అలవాట్లు, కాలానికి తగినట్లు రైతుల ఆలోచనలు, సాగు విధానాలు మారాలని సూచించారు.

సీఎం ఐదు సూత్రాలపై చర్చ

యడ్లపాడు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో బుధవారం అధికారులు గ్రామసభలు నిర్వహించారు. రైతన్నా మీకోసం వారోత్సవాల కార్యక్రమం కొనసాగింపుగా నిర్వహించిన ఈ గ్రామసభలలో మూడు వ్యవసాయ సీజన్లకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలు తయారుచేయడం, పంచసూత్రాలు వాటివలన కలిగే ప్రయోజనాలు తదితర అంశాలపై చర్చించారు. ఉన్నవ రైతు సేవా కేంద్రంలో ఏవో హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో వ్యవసాయ, పట్టు, పశుసంవర్ధకశాఖల అధికారులు పాల్గొని ప్రభుత్వం రైతన్నా మీ కోసం కార్యక్రమం ద్వారా రైతన్నకు అందించనున్న సహకారం, ప్రోత్సాహకాల గురించి వివరించారు. కార్యక్రమంలో పట్టు పరిశ్రమలశాఖ జిల్లా అధికారి బాలసుబ్రమణ్యం, పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు ఎం.నాగేశ్వరరావు, వ్యవసాయ విశ్వవిద్యాలయం కీటక విభాగం శాస్త్రవేత్త డాక్టర్ సాంబశివరావు, మరో శాస్త్రవేత్త డాక్టర్ రామారావు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు కామినేని సాయిబాబు, మాజీ జీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ కుర్రా రత్తయ్య, ఎంపీడీవో హేమలతాదేవి, పంచాయతీ కార్యదర్శి జయబాబు, వీఆర్వో అశోక్, వ్యవసాయ సహాయకురాలు సౌజన్య, రైతులు పాల్గొన్నారు.

● చిలకలూరిపేట: మండలంలోని రైతు సేవా కేంద్రాల వద్ద పసుమర్రులో బుధవారం నిర్వహించిన రైతన్నా మీ కోసం వర్క్ షాప్‌లో సహాయ వ్యవసాయ సంచాలకులు కేవీ శ్రీనివాసరావు, తహసీల్దార్ షేక్ మొహమ్మద్, ఎంఏవో సీహెచ్ సరిత, ఉద్యానవన అధికారి శ్రీలక్ష్మి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కరీముల్లా, మునిసిపల్ చైర్మన్ రఫాని, టీడీపీ సీనియర్ నాయకుడు నెల్లూరి సదాశివరావు పాల్గొన్నారు.

● నాదెండ్ల: మండలంలోని పలు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో రైతన్నా మీ కోసం వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. నాదెండ్ల రైతు సేవా కేంద్రంలో ఏపీ మైక్రో ఇరిగేషన్ ఎంఐఏవో మోషే పాల్గొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సల్మాన్, ఆర్ఐ సంతోష్ కుమారి, సొసైటీ అధ్యక్షుడు హరిబాబు, తెలుగు రైతు అధ్యక్షుడు సూర్యనారాయణ పాల్గొన్నారు.

● వినుకొండ: రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ఆశయమని ఏవో వరలక్ష్మి అన్నారు. 2026-27 సంవత్సరానికి ప్రభుత్వం విడుదల చేసిన యాక్షన్ ప్లాన్‌ను అనుసరించాలని ఆమె కోరారు. మండలంలోని తిమ్మాయిపాలెం రైతు సేవా కేంద్రంలో రైతన్నా మీ కోసం గ్రామ సభను బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్, వెటర్నరీ ఏడీ డా.శ్రీరాములు పాల్గొని ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, డీసీ చైర్మన్ ముత్తినేని కొండలు, గ్రామ పెద్దలు అడపాల రామయ్య, వెంకటేశ్వర్లు ప్రసాద్, గురజాల శ్రీను, వెంకట్రాయుడు, రైతులు, వీఆర్వో, వీఏఏ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

● కారుమంచి: రైతన్నా మీ కోసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కారుమంచిలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులతో కలసి బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మాజీ మండలాధ్యక్షుడు యరమాసు కోటేశ్వరరావు, ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య, ఇన్‌చార్జి సర్పంచ్ మల్లాపరపు గాలెయ్య, సొసైటీ చైర్మన్ గోపాళం శివప్రసాద్, ఎంపీటీసీ యూనిట్ ఇన్‌చార్జి కోటా హరిబాబు, సొసైటీ సీఈవో వెంకటనారాయణ, పంచాయతీ కార్యదర్శి జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

● నూజెండ్ల: మండల కేంద్రం నూజెండ్ల, మండలంలోని ఉప్పలపాడు, మారెళ్ళవారిపాలెం గ్రామాల్లో బుధవారం అధికారులు రైతన్నా మీ కోసం కార్యక్రమాలు నిర్వహించారు. ఉప్పలపాడులో పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా మందులు అందజేశారు. నూజెండ్లలో ఏపీసీఎన్ఎఫ్, ప్రకృతి వ్యవసాయం, మైక్రో ఇరిగేషన్ తదితర శాఖల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో వినుకొండ మార్కెట్ యార్డు చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్, ఎంపీడీవో ఉమాదేవి, నూజెండ్ల సొసైటీ చైర్‌పర్సన్ బచ్చు అంజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గంగినేని రాధాకృష్ణమూర్తి, టీడీపీ నాయకులు గంగినేని ఆంజనేయులు పాల్గొన్నారు.

● బొల్లాపల్లి: మండలంలోని బొల్లాపల్లి సచివాలయాల పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో రైతన్నా మీ కోసం వర్క్ షాపను నిర్వహించారు.

● రొంపిచర్ల: మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో రైతన్నా మీ కోసం వర్క్ షాపును బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, ప్రకృతి, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు. విప్పర్ల, రెడ్డిపాలెం గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో ఏవో శివలలిత పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి

● డీఈవో చంద్రకళ


కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ

నరసరావుపేట రూరల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లాలో దివ్యాంగ విద్యార్థుల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ తెలిపారు. పట్టణంలోని భవిత కేంద్రంలో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవంలో ఆమె మాట్లాడుతూ, విభిన్న ప్రతిభావంతులు, బుద్ధిమాంద్యం, వైకల్యం గల వారికి భవిత కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దివ్యాంగ బాలబాలికల ఉన్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ప్రత్యేక పథకాలను అమలు చేస్తోందన్నారు. దివ్యాంగ విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యేందుకు రవాణా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. శారీరక దివ్యాంగ విద్యార్థులకు ఒక పరీక్ష రాయకుండా మినహాయింపు ఇస్తామన్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన దివ్యాంగ విద్యార్థులకు డీఈవో చంద్రకళ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సమీకృత విద్య కోఆర్డినేటర్ ఆర్ శెల్వరాజ్, నవభారత దివ్యాంగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.కృష్ణమూర్తి, పూర్ణ చంద్రరావు, నాయక్, పెద్దన్నారావు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల జీవనోపాధి మెరుగుకు కృషి

● ఆనంద్ బెంజిమెన్


కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్

నరసరావుపేట రూరల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ సంస్థ ప్రత్యేక కృషి చేస్తోందని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్ తెలిపారు. హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని దివ్యాంగుల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ సంస్థ ఎనేబుల్ ఇండియా సహకారంతో దివ్యాంగుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అంజలి, సంస్థ సిబ్బంది మనోహర్, వెంకయ్య, సనా ముస్తఫా, గుళ్లపల్లి గ్రామ పెద్దలు అప్పారావు, మస్తాన్‌వలి, డాక్టర్ అహ్మద్, కరాలపాటి వలి, సుమారు 50 మంది దివ్యాంగులు, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

● నాదెండ్ల: మండలంలోని గణపవరం శాంతినగర్ భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో శ్రీనివాసరావు పాల్గొని దివ్యాంగులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో కృష్ణారెడ్డి, హెచ్ఎం కోటేశ్వరమ్మ, ఉపాధ్యాయులు, వెంకటేశ్వరరావు, నిర్మల జ్ఞానజ్యోతి, రాధా పాల్గొన్నారు.


ప్రైవేటు స్కూల్ బస్సు డ్రైవర్లతో మాట్లాడుతున్న ఎంవీఐ అధికారులు

నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

● ఎంవీఐ శివనాగేశ్వరరావు

వినుకొండ టౌన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): స్కూల్ బస్సుల నిర్వహణలో నిబంధనలు పాటించకపోతే పాఠశాల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.శివనాగేశ్వరరావు హెచ్చరించారు. వినుకొండ నియోజకవర్గంలోని ప్రైవేటు స్కూల్ బస్సులన్నింటినీ రవాణాశాఖ అధికారులు బుధవారం విస్తృతంగా తనిఖీలు చేశారు. పట్టణంలోని ఎన్ఎస్‌పీ గ్రౌండ్‌లో నియోజకవర్గానికి సంబంధించిన సుమారు 60 బస్సులను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో స్కూల్ బస్సులలో లోపాలను గుర్తించినట్లు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.శివనాగేశ్వరరావు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులను ఎక్కించుకోవద్దని సూచించారు. స్కూల్ బస్సులు నడిపే డ్రైవర్లకు హెవీ లైసెన్స్, ఐదు సంవత్సరాల అనుభవం తప్పనిసరని స్పష్టం చేశారు. ముందుగా ఎంవీఐ శివ నాగేశ్వరరావు డ్రైవర్లకు నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. శివ నాగేశ్వరరావు పాటు పవన్ కుమార్, వంశీ కృష్ణ బృందాలుగా ఏర్పడి ప్రతి బస్సును తనిఖీ చేశారు.

● చిలకలూరిపేట: జిల్లా రవాణ అధికారి జి.సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో చిలకలూరిపేట మోటారు వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ ఎన్.గోపాల్ బుధవారం విద్యాసంస్థల బస్సుల ప్రత్యేక తనిఖీ నిర్వహించారు. మొత్తం 71 బస్సులను తనిఖీ చేసి 30 బస్సులకు సంబంధించి లోపాలు గుర్తించి ఆయా విద్యాసంస్థల నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు.


చిగురుపాటి ఆదినారాయణ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యే అరవిందబాబు తదితరులు

ఫిర్యాదును విచారించకుండా నిందలా..?

● ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో తీరుపై సర్పంచ్ నిరసన


అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న సర్పంచ్, నాయకులు

శావల్యాపురం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్యదర్శి నిధులను అనధికారంగా డ్రా చేశారని ఫిర్యాదు చేస్తే కనీసం విచారణ చేపట్టకుండా తనపై నిందలు వేసి అతన్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని పోట్లూరు సర్పంచ్ పోపూరి జ్యోతి ఆవేదన వ్యక్తం చేశారు. శావల్యాపురం సెంటర్లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బుధవారం ఆమె నాయకులతో కలసి నిరసన వ్యక్తం చేశారు. సర్పంచ్ జ్యోతి మాట్లాడుతూ, ఎస్సీ కాలనీలో రూ.15లక్షలతో డ్రెయినేజీలు నిర్మిస్తే కేవలం రూ.3.90లక్షలు చెల్లించి మిగిలినవి చెల్లించకుండా ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. వైసీపీ మండల కన్వీనర్ బోడెపూడి వెంకటేశ్వర్లు, నేత ఐరామ్మూర్తి మాట్లాడుతూ, పంచాయతీ కార్యదర్శి ఫ్రాన్సిస్ గతంలోనూ అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారని, ఆయనకు అవినీతి చేయడం కొత్తేమీ కాదన్నారు. నిధులను దుర్వినియోగం చేసిన కార్యదర్శికి ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు.


గుంటి ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన హనుమత్ వ్రతాల్లో పాల్గొన్న భక్తులు

ఘనంగా హనుమత్ వ్రతాలు

వినుకొండ టౌన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గుంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో హనుమత్ వ్రతాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు నారాయణం ఆనందాచార్యులు ఆధ్వర్యంలో భక్తులతో కలిసి ఘనంగా పూజలు నిర్వహించారు.

మాజీ జడ్పీటీసీ ఆదినారాయణకు ఘన నివాళి

రొంపిచర్ల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఇటీవల మృతిచెందిన మాజీ జడ్పీటీసీ చిగురుపాటి ఆదినారాయణకు ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యే అరవిందబాబు బుధవారం నివాళులర్పించారు. ఆదినారాయణ స్వగ్రామమైన పరగటిచర్లలో జరిగిన సంస్మరణ సభలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. వీరివెంట డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, టీడీపీ నాయకులు ఉన్నారు.

67 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత


లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయ నిధి పేదల పాలిట పెన్నిధి అని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలో ప్రభుత్వ చీఫ్‌విప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు బుధవారం జీవీ ఆంజనేయులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొత్తం 67 మంది లబ్ధిదారులకు రూ.38.94లక్షల విలువైన చెక్కులు అందించినట్లు తెలిపారు. ఇప్పటివరకు 1,254 మంది లబ్ధిదారులకు రూ.8.56 కోట్ల నిధులను వినుకొండ నియోజకవర్గంలో సీఎం సహాయనిధి కింద అందించినట్లు చెప్పారు. సరైన డాక్యుమెంట్లు ఉంటే సాయం చాలా త్వరగా లభిస్తుందన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు శంకరరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి నిధులివ్వండి

● వైద్యశాఖ మంత్రికి ఎమ్మెల్యే అరవిందబాబు వినతి


మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో ఎమ్మెల్యే అరవిందబాబు, వెంకటేశ్వరరెడ్డి

నరసరావుపేట టౌన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి నిధులివ్వాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కోరారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య మంత్రి వై.సత్యకుమార్ యాదవ్‌ను కలసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ, మంత్రికి వంద పడకల తల్లీపిల్లల ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు అందజేశామన్నారు. పల్నాడు జిల్లాలో ఆయుర్వేదం, హోమియోపతి, సంప్రదాయ వైద్య విధానాలకు గిరాకీ పెరుగుతోందన్నారు. జిల్లా కేంద్రం నరసరావుపేటలో ఆయుష్ ఆరోగ్యకేంద్రం ఏర్పాటు చేసేందుకు అవసరమైన పాలనాపరమైన ఆర్థిక అనుమతులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. అలాగే ఆసుపత్రిని 200 పడకల నుంచి 350కి పెంచాలని కోరినట్లు చెప్పారు. తన వినతులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ సానుకూలంగ స్పందించారని ఎమ్మెల్యే అరవిందబాబు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇక్కుర్రులో 400 మందికి వైద్య పరీక్షలు

నరసరావుపేట టౌన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇక్కుర్రులో టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో కాటూరి మెడికల్ కాలేజీ ఆసుపత్రి సహకారంతో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తనయుడు డాక్టర్ చదలవాడ ఆదిత్య ప్రారంభించారు. వైద్య శిబిరంలో 400 మందికి వైద్య సేవలు అందించారు. అన్నిరకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాదు, డాక్టర్ కడియాల వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీనివాసరావు, కొల్లి వెంకటేశ్వర్లు, బి.పేరయ్య, కె.రమేష్, కె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గురవాయపాలెంలో వరి వంగడాల పరిశీలన


రైతులతో మాట్లాడుతున్న డాక్టర్ ఆలపాటి సత్యనారాయణ

నరసరావుపేట టౌన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గురవాయపాలెంలో సంగం సీడ్ విభాగం అభివృద్ధిచేసిన వరి వంగడం ఎస్ఎస్ఆర్-4 (అర్జున్)ను రైతులు పరిశీలించారు. సంగం డెయిరీ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన ఈ వంగడాన్ని రైతు చంద్రు గురుస్వామి సాగు చేశారు. బుధవారం క్షేత్ర పరిశీలనకు వచ్చిన రైతుల సందేహాలను డాక్టర్ ఆలపాటి సత్యనారాయణ, సిబ్బంది నివృత్తి చేశారు. ఎస్ఎస్ఆర్-4 అర్జున్ రకం అధిక దిగుబడిని ఇవ్వడమే కాక దోమపోటు, ఆకుముడత తెగులును తట్టుకొని తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం ఇస్తుందని తెలిపారు. ఈ పైరు ఎకరాకు 45 నుంచి 50 బస్తాలు వరకు దిగబడి ఇస్తుందని చెప్పారు. సంగం డెయిరీ సీడ్స్ రూపొందించిన మినుము ఎస్ఎస్‌బీ-2 (వీర), పెసర ఎస్ఎస్‌జీ-3 (భీమ) రకాలు తెగులును తట్టుకొని అధిక దిగుబడిని ఇస్తాయని వివరించారు.

స్టోన్ క్రషర్ కార్మికుడి అదృశ్యం


మహంకాళేశ్వరరావు (ఫైల్ ఫొటో)

యడ్లపాడు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఓ స్టోన్ క్రషర్‌లో పనిచేస్తున్న కార్మికుడు అదృశ్యమైన ఘటనపై యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామానికి చెందిన నామెపల్లి బ్రహ్మం తన కుమారుడు మహంకాళేశ్వరరావు(26) గత నెల 23వ తేదీ ఉదయం నుంచి కనిపించటం లేదని యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. మండలంలోని బోయపాలెం వద్ద ఉన్న బాబాస్టోన్ క్రషర్‌లో పనిచేసే మహంకాళేశ్వరరావు గత నెల 23వ తేదీ ఉదయం ఇంటి నుంచి వెళ్ళాడు. తాను ఫోన్‌చేసిన సమయంలో క్రషర్‌లోనే ఉన్నానంటూ కోపంగా సమాధానమిచ్చి ఫోన్ పెట్టేశాడని, అనంతరం ఎన్నిసార్లు చేసినా లిఫ్ట్ చేయలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం తాను బాబాస్టోన్ క్రషర్ వద్దకు వెళ్లి విచారించగా 11 గంటల వరకు క్రషర్‌లో ఉన్నాడని, అ తరువాత బయటకు వెళ్లి తిరిగి రాలేదని అక్కడ పనిచేస్తున్న సిబ్బంది చెప్పారని తెలిపారు. వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించానన్నారు. తండ్రి బ్రహ్మం ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ టి.శివరామకృష్ణ తెలిపారు.